బాణం" మార్కు కిర్పూరం బిళ్లలు మరియు
"రెయిన్‌బో" "RAINBOW" అతి సువాసన గలఅగరుబత్తీ
లనే ఎల్లప్పుడు వాడండి
Manufactured by:-
ANUPAMA INDUSTRIES,
12 14 Kazi Sayed St. Bombay 9

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 315

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: Texmoto
TEXMO
ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 22-2-1966 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 10 పైసలు

కొత్తపన్నులు లేకుండా 31 లక్షలమిగులుతో రాష్ట్రబడ్జెట్ ప్రతిపాదన

66-67కు ప్రభుత్వ ఆదాయం 174.24 కోట్లు, వ్యయం 173.93 కోట్లు ఉండగలదని అంచనా

9.50 కోట్లు ప్రజలవద్దనుంచి సేకరణకు నిర్ణయం: ఎన్. జి. వోలకు సహాయం విషయమై కొద్దిరోజుల్లో ప్రకటిస్తామని ఆర్థికమంత్రి వెల్లడి

మార్చి 1 నుంచి తాలూకాస్థాయిలో కోర్టుల పునర్వ్యవస్థీకరణ విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ తథ్యమని డా. చెన్నారెడ్డి నమ్మిక

హైదరాబాదు, ఫిబ్రవరి 21

రాష్ట్ర ఆర్థికమంత్రి డా. మరి చెన్నారెడ్డి ఇవాళ శాసనసభకు సమర్పించిన 1966-67 సం॥ రపు బడ్జెట్ అంచనాలలో రు. 31 లక్షలు మిగులు చూపించగలిగారు.

ఈ అంచనాలప్రకారం 66-67 లో ప్రభుత్వ ఆదాయం 174.24 కోట్లు. వ్యయం 173.93 కోట్లు కొత్త పన్నులు వేయదలచినట్లు ఆర్థికమంత్రి సూచించలేదు.

నిరుటి ఆదాయంమీద సుమారు 22 కోట్లు పెరగడానికి కారణాలు శిస్తులు (478 లక్షలు), అమ్మకం పన్ను (240 లక్షలు), కేంద్రంనుంచి ఎక్సైజు డ్యూటీ (416 లక్షలు), వడీలు (524 లక్షలు) మొదలైనవి పెరగడం. వ్యయంలో కూడా నిరుటికన్నా సుమారు 9 కోట్లు పెరగడానికి కరవుభత్యం (రెండున్నర కోట్లు) ఒక ముఖ్యకారణం.

66-67లో ప్రజల వద్దనుంచి 9.50 కోట్లుఋణం చేయదలచినట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. ఇదికాక కేంద్రం నుంచి 49 కోట్లు అప్పుగా సేకరించగలరని అన్నారు. గత మార్చి అఖరుకు ప్రజాఋణం సుమారు 462 కోట్లు ఉంటుంది

నాని గెజిటెడ్ ఉద్యోగులకు సహాయం చేసేవిషయాన్ని గురించి ఉద్యోగుల సంఘాలతో సంప్రదింపులు జరుగుతున్నాయని, కొద్దిరోజులలో ఏదో ఒక నిర్ణయాన్ని ప్రకటించగలనని డా. చెన్నారెడ్డి ప్రకటించారు

రాష్ట్ర సాధన సంపత్తి విషయం ప్రస్తావిస్తూ 23.02 కోట్ల తరుగులో ప్రారంభమయ్యే ఈ సం. రం 11.68 కోట్ల తరుగుతో ముగియవచ్చునని అంటే రాష్ట్ర మొత్తం ఆర్థిక పరిస్థితి 11.34 కోట్ల మేరకు మెరుగుపడుతుందన్న మాట అని ఆయన అన్నారు.

మూడవ ప్రణాళిక వినియోగం మొత్తం రు 350.71 కోట్లు ఉంటుందనీ, ఇందులో రాష్ట్రంలో సమకరించుకొన్న మొత్తం వనరులు రు 130.53 కోట్లు, కేంద్ర సహాయం రు 220.18 కోట్లు అనీ ఆర్థికమంత్రి చెప్పారు.

65-66 వార్షికప్రణాళికను ప్రస్తావించి, యీ ప్రణాళికలో రు 100.33 కోట్లు వినియోగం ఉద్దేశించబడిందనీ, కాని ఏడాది గడుస్తున్న కొద్దీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు, తుంగభద్ర ఎగువ కాల్వ, విద్యుత్ పథకాలపై పై వినియోగాన్ని పెచ్చించడం అవసరమైందనీ, అంటే రక్షణావసరాలు, ఆహార దిగుమతులు, కరవుభత్యంలో అదనపు ఖర్చు, అనావృష్టివల్ల రెవెన్యూ నష్టం వీటన్నిటి మూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాకిడి ఎక్కువై 66-67 వార్షికప్రణాళికను రు. 79.25 కోట్లకు పరిమితం చేయవలసి వచ్చిందని అన్నారు. ఇందులో రు 50 కోట్లు కేంద్రం సమకూరుస్తుందని రు 29.25 కోట్లు రాష్ట్రప్రభుత్వం సమకూర్చుకోవలసి ఉన్నదనీ చెప్పారు.

వ్యవసాయ కార్యక్రమాల సంగతి ప్రస్తావించి, 66-67 లో రు 5.06 కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు.

రైతులకు ఎరువుల సంపత్తి విషయంలో ఒక్క పసింటి కోసమేకాక, మరి సౌకర్యాలను సమకూర్చుకోడంలోకూడా సహకార సంఘాలను వినియోగించుకోవాలనే పథకం ఆలోచనలో ఉన్నదనీ, త్వరలోనే యిది ఒక రూపం దాలుస్తుందనీ తెలియజేశారు.

ధ్యాసీకరణ మిల్లర్లకు మాత్రమే పరిమితం చేయాలని నిశ్చయించడం జరిగిందన్నారు.

రేషనింగ్ విషయంలో రు 200, అంతకు తక్కువ ఆదాయం కుటుంబాలకు అదనపు రేషన్ యివ్వడానికి ఏర్పాటు చేశారు.

1966-67 లో సహకార పరపతి సంఘాలకు రు 6 కోట్లు (అంటే కిందటి ఏడాదికన్నా రు 6 కోట్లు అధికం) పంపిణీ చేయాలని ఉద్దేశం. దీర్ఘకాలిక పరపతి పనులు రు 4.7 కోట్లు ఉంటాయి.

ప్రాజెక్టులు

మధ్య రకానికి చెందిన 23, పెద్ద రకానికి చెందిన 5 ప్రాజెక్టులు 66 మార్చి లోపు పూర్తి కావచ్చుననీ, ఈ ప్రాజెక్టుల క్రింద సాగయ్యే భూమి సుమారు పదిలక్షల ఎకరాలు ఉంటుందని అర్థికమంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు అనుకున్నట్లు సాగులోందనీ, కేంద్రం యీఏడు రు. 10 కోట్లు అదనంగా సహాయం చేసిందనీ, 66 జూన్‌నాటికి 5.79 లక్షల ఎకరాలకు నీరు సరఫరా అవుతుందనీ చెప్పారు.

శ్రీశైలం కాఫర్ డాం 66 జూన్‌కు పూర్తికావచ్చు.

చిన్ననీటి సాగుదల పథకాలకు 66-67లో రు. 6.41 కోట్లు కేటాయించారు.

విద్యుచ్ఛక్తి పథకాలకు రు. 32 కోట్లు కేటాయించబడింది.

66-67 లో 700 గ్రామాలకు, 13500 వ్యవసాయక పంపుసెట్లకు విద్యుత్తును విస్తరించవలసిన తలపెట్టారు.

బందవ ఉక్కు ఫ్యాక్టరీని విశాఖపట్టణంలో నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయానికి రాగలదని ఆశిస్తున్నామంటూ, స్వర్గీయ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి యీ విషయంలో మనకు మాట యిచ్చారు కాబట్టి విశాఖలోనే యీ ఫ్యాక్టరీ తప్పక అనే నమ్మకం మరింత బలపడిందని అర్థిక మంత్రి అన్నారు.

ప్రభుత్వం పరిశ్రమలను వివిధ ప్రాంతాలలో వీలయినంతవరకు వికేంద్రంగా ఏర్పాటు చేయాలనిభావిస్తోందనీ, ఇందుకై పారిశ్రామిక ప్రాంతాలను అభివృద్ధి పరచేందుకు రాష్ట్రంలోని ముఖ్యనగరాలలో విస్తార ప్రాంతాలు సేకరించాలనీ భావిస్తున్నామనీ వెల్లడించారు.

త్వరలోనే వ్యవసాయక — పారిశ్రామిక కార్పొరేషన్‌ను నెలకొల్పాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు శ్రీ చెన్నారెడ్డి ప్రకటించారు.

సెంట్రల్ స్టోర్స్ పరేజు శాఖను రద్దు చేసి, ఆయా శాఖలలో కావలిసిన వస్తువులను కొనుక్కొనే అధికారం ఆయాశాఖ అధికారులకే యివ్వడం జరిగిందని చెప్పారు.

హైదరాబాదులోని గాంధి వైద్య కళాశాలలోను, గుంటూరులోని వైద్యకళాశాలలోను రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సు ప్రారంభించబడింది.

వివిధ ఆసుపత్రులలో మంచం సంఖ్యను పెంచడంతోపాటు వచ్చేఏడాది జిల్లా, తాలూకా ఆసుపత్రులకు చాలావాటికి ఎక్స్-రే యంత్రాల సరఫరా కాబడతాయి.

ఇంజనీరింగ్ కళాశాలల విషయంలో అదనంగా 175 సీట్లను, పాలిటెక్నిక్‌లలో 310 సీట్లను ఏర్పాటు చేయడానికి కేటాయింపు జరిగింది.

రాజధానిలో తెలుగు బోధన కళాశాలను ఏర్పాటు చేయాలని ఒకసంఘం చేసిన సూచనకు అర్థికమంత్రి హర్షం తెలుపుతూ, యీ కళాశాల స్థాపనకు రు50 వేలు కేటాయించాలని నిశ్చయించినట్లు వెల్లడించారు.

కోర్టుల పునర్నిర్మాణాన్ని ప్రస్తావించి, ఆంధ్రప్రాంతంలో తాలూకా స్థాయిలో కోర్టులను 1966 మార్చి 1వ తేదీ నుంచి తెలంగాణ పద్ధతిపై పునర్నిర్మించడానికి నిర్ణయంజరిగిందనీ, ముందు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, కర్నూలు, కడపజిల్లాలలోనూ తెలంగాణ పద్ధతిని ప్రవేశపెట్టి, క్రమంగా ఇతర జిల్లాలకు విస్తరింపజేయడం జరుగుతుందని చెప్పారు.

స్వర్గీయ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రికి అర్థికమంత్రి ప్రసంగం ప్రారంభంలో నివాళులు అర్పించారు.

నలభై రెండు పుటల ప్రసంగ పాఠాన్ని అర్థికమంత్రి 70 నిముషాలు చదివారు.

బడ్జెట్ చర్చలో సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేసిన తర్వాతనే పరిపాలనా సంస్కరణల సంఘం నివేదికపై ప్రభుత్వం తుది నిర్ణయం చేస్తుందని ఆయన వెల్లడించారు.

శాసనమండలిలో బడ్జెట్‌ను రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రవేశపెట్టారు, బడ్జెట్ ప్రసంగం చదివేందుకు ఆయన 75 నిముషాలు తీసుకున్నారు.

అర్థికమంత్రి ప్రసంగం వివరాలు 3 వ పేజీలో

బడ్జెట్ సంగ్రహ స్వరూపం

	వివరాలు అంకెలు [లక్షల రూపాయలలో] (1)	బడ్జెట్ అంచనా 1965-66 (2)	రివైజ్డ్ అంచనా 1965-66 (3)	బడ్జెట్ అంచనా 1966-67 (4)
A	ప్రారంభ నిల్వ	-190.45	613.39	-2302.00
B	రెవెన్యూ కాతా			
	1. రెవెన్యూ	15,452.65	15,235.17	17,423.68
	2. వ్యయం	16,122.72	16,586.51	17,392.98
	3. మిగులు లేదా తరుగు	-670.07	-1351.34	+30.70
C	ఇతర కాతా కాతాలు.			
	రాబడులు:			
	1. మార్కెట్‌లో తీసుకొనే అప్పులు	1200.00	932.75	950.00
	2. ఇవ్వవలసిన అప్పు	. .	4000.00	1500.00
	3. కేంద్రంనుంచి అప్పు	8007.15	8448.11	4889.49
	4. ఇతర అప్పులు	—	—	—
	5. డిపాజిటు వగైరాలు	795.38	1375.13	1880.04
	6. అడ్వాన్సులు వగైరా	2182.15	1580.72	1793.52
	మొత్తం:	12,414.68	17,275.71	11,198.05
	చెల్లింపులు.			
	1. పెట్టుబడి వ్యయం.	5572.08	6373.10	3998.37
	2. ప్రజల అప్పుచెల్లింపు	— —	4000.00	1500.00
	3. కేంద్రానికి చెల్లింపు	2980.07	4006.92	1684.02
	4. ఇతర అప్పులకు	52.44	56.43	459.98
	5. అంతరరాష్ట్ర చెల్లింపులు	19.21	19.21	19.21
	6. అడ్వాన్సులు	3949.91	4584.10	2433.17
	మొత్తం	12573.71	18,839.76	10,094.75
	బి) కాతాను మిగులు లేక తరుగు	-159.03	-1564.05	+1103.30
	(డి) ముగింపు నిల్వ	-1019.55	-2302.00	-1168.00

ఆర్థికమంత్రి ప్రసంగం పాడిందే పాటగావుంది

శాసనసభలో ప్రతిపక్షాల విమర్శలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 21 :

రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రసంగం దస్సగా, నిస్తేజంగా, పాడిందే పాటగా సామాన్య ప్రజల కష్టాలకు పరిష్కారమార్గం చూపించకుండా వున్నదని, శాసన సభలోని ప్రతిపక్ష నాయకులు తీవ్రముగా విమర్శించారు.

బడ్జెట్ ప్రసంగంపై ప్రతిపక్ష నాయకుల వ్యాఖ్యానాలు యీ విధముగా వున్నాయి.

నేషనల్ డెమోక్రాట్‌ల నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం యిలా చెప్పారు:

ఈ ప్రసంగం ఒక కార్యదర్శి నివేదికలా వుంది. సామాన్య మానవుడి కష్టాలు నివారణానికి, ప్రణాళికలన్ని చేశామన్నారు గాని, మామూలు వాడి పరిస్థితి "యెక్కడ వున్నావే గొంగళి అంటే వేసిన చోటే వున్నాను అన్నట్లుంది"

ధరలు ఆదుపులోకి తేవడానికి ఏవోచర్యలు తీసుకున్నామన్నారు. కాని అవి దిగిరాలేదు. లోపల పరిస్థితి గురించి మనకెక్కడా ఆశారేఖ గోచరించడములేదు. ఎస్.జి.వో.ల విషయమై మంత్రిగారి ప్రసంగంచాలా ఆశాభంగంగావుంది. గోదావరి బరాజు ప్రస్తావన లేదు. తెలుగును అధికార భాష చేయడంగురించి, అలా చేయడానికి 50 వేల రూ.లతో ఒక తెలుగు బోధనా కళాశాలను యేర్పాటు చేస్తామని చెప్పటంతప్ప మరో మాట యేమీ చెప్పలేదు కాదు.

(శ్రీ పిల్లలమరి వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టుప్రతిపక్ష నాయకుడు) ఇలా చెప్పారు: ప్రభుత్వోద్యోగుల కోర్కెలను ప్రభుత్వం మన్నించలేదు. నాలుగవ ఆర్థిక విధానసంఘం సిఫారసు భత్యాలు పెంచాలని ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలోకి తీసుకోవాలని సూచించినా, చాలా రాష్ట్ర ప్రభుత్వాలు భారత ప్రభుత్వోద్యోగుల అధికధరల భత్యాలకు సమానముగా భత్యాలను పెంచినా మన రాష్ట్ర ప్రభుత్వం వాటిని అంగీకరించక క్లిష్టపరిస్థితిని కల్పించింది. ఇందుకు ప్రభుత్వోద్యోగులంతా ఆందోళన చెంది వున్నారు. అర్థిక మంత్రి ప్రసంగం యీ విషయంలో తృప్తికరంగాలేదు. ప్రభుత్వ యాజమాన్యం క్రింద వున్న సంస్థలలోని కార్మికులకు బోనస్ యిచ్చేసూట యేమీ చెప్పారుగాదు. గోదావరి వంతెన సంగతికూడా గోదావరిపై రైలురోడ్డు సంగతికాని యెక్కడ నిలిచిందడంలేదు. తెలుగును అధికార భాషగా చేయడానికి గట్టి చర్యలు యేమీ తీసుకున్నట్లు కనిపించలేదు. 50 వేల రూపాయలు వేసి

(మిగతా 5 వ పేజీలో)

నసూతియన్ తొలగింపు

ఇండొనీసియా మంత్రివర్గం పునర్నిర్మాణం

సింగపూర్, ఫిబ్రవరి 21

ఇండొనీసియా మంత్రివర్గాన్ని అధ్యక్షుడు సుకర్ణో పునర్నిర్మించారు. కొత్త మంత్రివర్గంలో రక్షణమంత్రి జనరల్ ఎ హెచ్ నసూతియన్‌కు స్థానంలేదని జకార్తా రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

కొత్త రక్షణమంత్రిగా మేజర్—జనరల్ పిబ్రీ నియమించారు. జనరల్ నసూతియన్ ఆధిపత్యంలో వున్న సాయుధ దళాలు వ్యవస్థనుకూడా తొలగించివేశారు.

"శాస్త్రి హోమీ కేంద్రం పాటిస్తుంది"

5 వ ఉక్కుఫ్యాక్టరీ సాపనపై ముఖ్యమంత్రి ఆశాభావం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : విశాఖపట్నంలో అయిదవ ఉక్కు కర్మాగారం నెలకొల్పే విషయంలో స్వర్గీయ శాస్త్రి ఇచ్చిన హామీలను ప్రస్తుత కేంద్రప్రభుత్వం పాటించగలదని తాము విశ్వసిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అన్నారు.

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం స్థాపించాలని విపుణుల సంఘం చేసిన సిఫార్సులకు తాను వ్యతిరేకినికానని ఆంధ్రలో పర్యటన జరిపినప్పుడు శ్రీ శాస్త్రి తమతో చెప్పారని శ్రీ శాస్త్రి వృత్తికి సంతాపం తెలుపుతూ తాము శాసనపరిషత్‌లో ప్రవేశపెట్టిన తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శాసనసభ సమావేశం

28 వ తేదీకి వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : ఆర్థిక మంత్రి ప్రసంగం ముగిసిన తర్వాత శాసనసభ సమావేశాలు సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం 8.30 గంటలకు వాయిదావేశారు.

భారత్‌కు హంగరీ ఆర్థిక సహాయం

శ్రీ కల్లాయ్ వాగ్దానం: ఇందిరా గాంధీతో 70 నిముషాల సేపు చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 :

భారత్‌కు ఆర్థిక సహాయాన్ని అందజేయడానికి హంగరీ సిద్ధంగా వున్నదని హంగరీ ప్రధాని శ్రీ గ్యూలా కల్లాయ్ నేడు ప్రధాని ఇందిరాగాంధీతో చర్చలు జరిపి నప్పుడు తెలియజేశారు.

తమదేశాన్ని సందర్శించవలసిందిగా శ్రీ గ్యూలాకల్లాయ్ అందజేసిన ఆహ్వానానికి భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అంగీకరించారని ఇక్కడ తెలియవచ్చింది.

శ్రీ కల్లాయ్ నేడిక్కడ శ్రీమతిగాంధితో ప్రపంచసమస్యలను గురించి 70 నిముషాల సేపు చర్చలు జరిపినప్పుడు పై ఆహ్వానాన్ని అందజేశారు.

భారతదేశానికి ఆర్థిక సహాయం చేయడానికి తాము సిద్ధంగా వున్నట్లు శ్రీ కల్లాయ్ ప్రకటించారని తెలిసింది.

భారత, హంగరీల ఒప్పందాలు, వియత్నాం పరిస్థితి, యూరోపా, ఆసియా, ఆఫ్రికా ఖండాల పరిస్థితి నేడు చర్చకు వచ్చాయి.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం, రొడీషియాలోని అల్పసంఖ్యాకుల ప్రభుత్వం అనుసరిస్తున్న జాతివివక్షవిధానాన్ని శ్రీ కల్లాయ్ వ్యతిరేకించినట్లు తెలియవచ్చింది.

ప్రధాని ఇందిరకు ఆయన ఒక "ప్లాటింగ్ సింగింగ్‌సెట్"ను బహూకరించారు.

నేటి చర్చలలో భారత విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ దినేష్‌సింగ్ కూడా పాల్గొన్నారు.

శ్రీ కల్లాయ్ అంతకుముందు రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొని ఆయనతో కలసి విందారగించారు. గాంధి, నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రిగార్ల సమాధులను సందర్శించారు.

తాష్కెంట్ ఒప్పందం

లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : తాష్కెంట్ ప్రకటనను లోక్ సభ నేడు ఆమోదించింది.

ఆమోదంవల్ల నిరసన తెలుపుతూ జనసంఘం, సంయుక్త సోషలిస్టు పార్టి సభ్యులు సభనుంచి నిష్క్రమణ జరిపారు.

తాష్కెంట్ ప్రకటనకు రహస్య అనుబంధాలుగాని, నిబంధనలుగాని ఏవీ లేవని విదేశాంగమంత్రి శ్రీ స్వరణసింగ్ నేడు లోక సభలో పేర్కొన్నారు.

తాష్కెంట్ ప్రకటనపై ఏడు గంటల పాటు లోకసభలో జరిగిన చర్చకు శ్రీ స్వరణ సింగ్ జవాబుచెబుతూ, తాము యుద్ధంపట్ల అవలంబించిన వైఖరిని గట్టిగా సమర్థిస్తున్నామని పేర్కొన్నారు.

హాజీపీర్, తిత్వాల్, కార్గిల్‌ల నుండి సైనిక దళాలను ఉపసంహరిస్తున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రతిపాదించిన సవరణలను సభవారు త్రోసిపుచ్చారు.

— — : — —

గోవా ప్రభుత్వం రాజీనామా : అధికార పక్షం నిర్ణయం

పంజిమ్, ఫిబ్రవరి 21 : గోవాలోని ప్రభుత్వం, శాసనసభాపతి, ఉపసభాపతి మార్చి 14వ తేదీకి రాజీనామాచేయాలని గోవా అధికార పక్షమైన మహారాష్ట్రవాదీ గోమంతక పార్టీ అధిష్ఠానవర్గం తీర్మానించినట్లు కార్యదర్శి శ్రీ నారాయణ్ హెచ్. నాయకునేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

నేటి సాయంత్రం జరిగిన అధిష్ఠాన వర్గ సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నారని ఆయన తెలియజేశారు.

1967 వరకు అన్ని ఉపఎన్నికలు వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : ఇప్పటినుంచి వచ్చే సాధారణ ఎన్నికలు జరిగేలోగా శాసన సభలకుగాని, పార్లమెంటుకుగాని ఉప ఎన్నికలు జరుగవని తెలుస్తున్నది.

ఒరిస్సాఉపఎన్నికలను వాయిదా వేసేందుకు ఒక బిల్లును పార్లమెంటు ఇప్పటి సమావేశంలోనే ప్రతిపాదిస్తారని తెలుస్తున్నది.

విల్సన్ మాస్కో రాక

మాస్కో, ఫిబ్రవరి 21 : బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ నేడిక్కడకు వచ్చారు. ఆయన ప్రయాణంచేసిన కామెట్ విమానం వాతావరణం సరిగ్గా లేకపోవడంవల్ల మొదట అనుకున్నట్లుగా నికోవో విమానాశ్రయంలో కాకుండా షెరెమ్‌టేవో విమానాశ్రయంలో దిగింది. నికోవో విమానాశ్రయంలో విల్సన్ కోసం ఎదురుచూస్తున్న సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ హడావుడిగా షెరెమ్‌టేవో విమానాశ్రయానికివచ్చి బ్రిటిష్ ప్రధానికి స్వాగతం చెప్పారు.

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, ఫిబ్రవరి 21 :

ప్రారంభం ధర	23.27
ముగింపు ధర	23.27

కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా కొల్లేటికోట గ్రామములో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర (తీర్థం) ఉత్సవములు ది 21-2-1966 మొదలు 9-3-1966 వ తేదీ వరకు జరుగును. గాన భక్తులెల్లరు ఈ ఉత్సవములో పాల్గొని శ్రీ అమ్మవారి తీర్థప్రసాదములు స్వీకరించప్రార్థన.
N B:- గూడవల్లి—ఆకివీడు, కలపర్రు, రూలు మధ్యలోగల "లక్కీడు" గ్రామములో ఉన్న కొల్లేటికోట చేరుటకు పడవలు, లాంచీ సర్వీసులు కలవు.
ఇట్లు
కొల్లేటికోట ధర్మకర్తలు
సైదు గంగరాజు,
మేనేజింగ్ ట్రస్టీ
KIMIDI

ఏజెంట్లు కావలెను

మా కార్పెట్లు మంచి రెడ్ షిట్లు కమీషన్ పద్ధతిపై అమ్ముటకు ఏజెంట్లు కావలెను. Visalatchi Carpet Works P. B No.33, Bhavani p o.(Via,Erode.

1 నెలమాత్రము ఉచితబహుమతి

అందమైన స్త్రీలకు మిక్కిలి సూతన మైన ఆకర్షణీయమైన డిజైనులలో, రంగులో సరిక్రొత్త కాశ్మీర్ ఆర్ట్ సిల్కులు వచ్చియున్నవి. స్టాకుపరిమితం. పెద్ద సైజులలోమాత్రమే లభించును. 1కు రు. 10/— 2కి రు. 18/— 3 కి రు.25/—4కు రు 32/— రెండు లేక అంతకుమై చీరెలకు ఆర్డరు పంపిన వారికి పిల్కువెకూళ్లు లేక బ్లవుజుగుడ్డ ఉచితముగా పంపబడును. మీఆర్డరుసనడే పంపండి. TAJCO(PD)P.Box1383, Delhi-6.

యల్లాయపాలెంగ్రామపంచాయతి కావలెను

వెస్టుగోదావరిజిల్లా కోవూరు తాలూకా యల్లాయపాలెం గ్రామ పంచాయతిలో ఒక గుమాస్తా ఉద్యోగమునకు 70—2—100 స్కేలు మరియు మామూలు కరువుభత్యము తోటి 28—2—66 తేదీనగాని లేక అంతకుముందు గాని యల్లాయపాలెం పంచాయతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారికి చేరునట్లు ఈ క్రిందివర్ణనలు గలిగిన అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరడమైనది. లక్షణములు తెలుపు ప్రకటనను ఒక గజిటెడ్ ఆఫీసరుచే అటెస్టు చేయబడి దరఖాస్తులు వెంట పంపవలయును.

విద్యార్హత : మెట్రిక్యులేషను గాని లేదా పూర్తి యస్. యస్. యల్. సి. గాని ప్యాసు అయి ఉండవలెను.

వయస్సు ముప్పది సం.ల లోపు ఉండవలెను. నియామకమైనట్లు ఉత్తరువు వచ్చిన వెంటనే రు. 100/—ల సెక్యూరిటీ డిపాజిట్టు కట్టవలసి యుండును.

[సం] యస్. శ్రీనివాసరావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసర్,
యల్లాయపాలెంపంచాయతి, 17—2—66

వేలము అమ్మకము

త్రుప్పుపట్టే టటువంటి రకముల తుక్కు సామానులు అనగా పనికిరానట్టి బెండరు బాయిలర్, అండర్ ఫ్రేమ్స్, ఫ్యాన్స్, సి. ఐ. ఇంజన్ సిలిండర్, ఎం. ఎల్. తుక్కు, ఉక్కు స్క్రీపర్ల తుక్కు, వీల్ సెంటర్లు, భారీయైన రిస్పిక్టిల్స్, టైప్ రైటర్లు, పనికిరాని మెషిన్లు, పనికిరాని కాగితము, భారీ సిమెంటు సంచులు వగైరాలున్నవి మరియు పనికిమాలిన తుక్కు, తుక్కు సామానులు అనగా జింకు, అల్యూమినియం, కంచుకు చెందిన తుక్కు సామానులు, బోరింగులు వగైరాలు జనరల్ [illegible] రుసుండు 2—3—66 తేదీ తర్వాతి దినములలో ఉ. 10 గంటల కున్ను మరియు పనికిమాలిన రోలింగ్ స్టాకు జనగా వాగన్లు, అండర్ ఫ్రేములు వగైరాలు సర్టిఫికేట్ పిలిచి కొనుగోలు చేయబడి దరఖాస్తులు వెంట పంపవలయును.

ఎ. నెం. సామాను వివరము ధరావత్తు
1. 1966—67 సంవత్సరమునకు అవసరమగు సామానులు సప్లయి చేయుటకు. రూ. 15/—
2. వీధి లాంతర్లు, బర్నర్లు, చిమ్నీలు వగైరాలు సప్లయిచేయుటకు. 15/—
3. 1966—67 సంవత్సరమునకు వీధిలాంతర్లు వెలిగించుటకు తెల్ల కిర్సనాయిలు, లగ్గి పెట్టెలు సప్లయిచేయుటకు. 15/—
4. 1966—67 సంవత్సరమునకు చెర్తటండి, ఎద్దులు సప్లయి చేయుటకు, తోలుటకు. 10/—
5. 1966—67 సంవత్సరమునకు కన్సర్వెన్సీ సామానులు సప్లయి చేయుటకు. 5/—

పోలవరం, 16—2—1966 } పి సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

శృంగవరపుకోట గ్రామ పంచాయతి విశాఖజిల్లా
టెండరు నోటీసు

తే 8—3—1966 వ మంగళవారము మధ్యాహ్నం 3 గంటల వర్కు శృంగవరపుకోట గ్రామ పంచాయితి ఆఫీసు వద్ద సదరు పంచాయితీ కార్యనిర్వాహక అధికారిచే గాని వారివల్ల అనుమతి పొందిన వారిచేగాని సదరు పంచాయితీ ఉపయోగమునకుగాను యీ దిగువ నుదహరించిన సామానులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ప్రతి టెండరుదారుడు సదరు సామానులు కొనుగోలు చూపిన సొమ్ము యీ ఆఫీసులో దరఖాస్తుచేసి రసీదు జతపరచి నిర్ణీత నమూనాలో టెండరుదారులు చేయవలెను. టెండరు షరతులు వగైరా ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనగలరు. సదరు టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 4 గంటలకు హాజరుగా యున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

ఎ. నెం. సామాను వివరము ధరావత్తు
1. 66—67 సంవత్సరములో కాన్సర్వెన్సీవారియు ముద్రా ఎడ్డులకు. రూ.
1. దానా సామానులు 50/—
2. ఎండుగడ్డి 50/—
2. 66—67 సంవత్సరములో వీధి దీపములకు
1. కిర్సనాయిలు 10/—
2. లైటింగు సామానులు 25/—
3. 66—67 సంవత్సరములో ఆఫీసుకు స్టేషనరీ సామానులు 25/—
4. 65—66 యుస్‌ఫిలియరు సిబ్బంది యూనిఫారములకు పలయు
1. కాకీ గుడ్డ 25/—
2. బేలుగుడ్డ బొత్తాలులతో సహా పైగుడ్డ కుట్టి యూనిఫారములు సప్లయి చేయుట 10/—

(సం) జి సన్నిబాబు,
కార్యనిర్వాహక అధికారి, గ్రామపంచాయితీ, శృంగవరపుకోట

ఏజెంట్లు కావలెను

మా శాలువలు, షర్టింగులు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. శాంపిల్స్ ఉచితం. స్థిరమైన ఆదాయం. పెట్టుబడి అవసరంలేదు. వివరములకు: Omi Mills. Ludhiana.

ఏజెంట్లు కావలెను

శాలువలు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. పెట్టుబడి అవసరములేదు. శాంపిల్స్ ఉచితంగా పంపబడును. Marina Textile Mills, Saban Bazaar, Ludhiana.

ఏజెంట్లు కావలెను

పుష్పరాజ్ సెంట్లు, కేలండర్లు అమ్ముటకు ప్రతి ఊళ్లోను హెచ్చు కమీషనుపై ఏజెంట్లు కావలెను. కేలండర్ల శాంపిల్సు ఉచితం. పుష్పరాజ్ సెంట్సు & కేలండర్సు కో, రాజమండ్రి—2.

ఇల్లు అమ్మకం

చంద్రగిరిలో స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా అడ్డెకుపున్న రెండు అంతస్తుల భవనము ఇంటివిస్తీర్ణం 1800 చదరపుఅడుగులు కోరేవారుచేరుగావచ్చి సంప్రదించవచ్చును. S. A. మజీద్, పాతపేట, చంద్రగిరి.

విద్యా విషయములు

హోమియోపతి పోస్టు ద్వారా చదివి, M.D.H. Diploma పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. గవర్నమెంటు రిజిస్ట్రేషన్ కూడ ఏర్పాటుచేయబడినది. వివరములకు వ్రాయండి: Hind Homeopathic College, (A. P.) Sonepat. (Pb.)

పాత మోటారుకార్లు కావలెను

పాతకార్లు — రోల్స్‌రాయిస్, మెర్సిడస్, హిస్పానోసూయిజా, డ్యూసెన్‌బర్గ్, ఇసోటా ఫ్రాస్చిని లేక అట్టి రకములవిని సప్లయి చేయదలచినవారు బొమ్మనెం: 4838, C/o ఆంధ్రపత్రిక, నెం: 7, తంబుచెట్టివీధి, మద్రాసు—1కి వ్రాయగోరడమైనది.

తుపాకులు వగైరా అమ్మకము

స్టాండర్డు మరియు అబ్‌సాలిట్ బోర్డుల DB/SB తుపాకులు, DB/SB రైఫిళ్లు, పిస్తోళ్లు, రివాల్వర్లు, ఆర్డినెంటల్ మరియు మజల్ లోడింగ్ ఆయుధములు వంటివి మంచిధరలకు మేము కొనగలము. అధికంగా సప్లయి చేయగలవారు బొమ్మ నెం. 4837 C/o ఆంధ్రపత్రిక, నెం. 7, తంబుచెట్టివీధి, మద్రాసు—1కి వ్రాయవలెను.

నేషనల్ ట్రాన్సిస్టర్

జపానులో కనుగొనబడిన జేబురేడియో. పెద్దరేడియోలాగపలుకుము. ట్రాన్సిస్టర్లు, రాడిస్పీకర్లు అన్నిభాగాలుగ్యారంటీ. జపాన్ తయారీ.

పిల్లవు ప్రకారం ఎక్కడైనా సంగీతం,వార్తలు వగైరావినండి.ప్రపంచంలోనిప్రతిస్టేషను స్పష్టంగా కంగానివినట్లుగ్యారంటీ వినటానికి సిద్ధంగా పంపబడును. టార్చి సెల్స్‌తో పనిచేయును. అనువైనది, అందమైనది. 3 సం. గ్యారంటీ. డీలర్సు నెం. TR 45. వెల: రు. 68. వి. పి. పి. వార్జీలు రు. 6/— కైదర్ కేసు రు. 7/—. Indusco [APT-68, Phapala] Aligarh

సాంఘిక సేవ: విద్యార్థుల కర్తవ్యం

రాజమండ్రి కళాశాల సభలో ప్రముఖుల వివరణ

రాజమండ్రి, ఫిబ్రవరి 20—"నేటి కళాశాల విద్యార్థులు సాంఘిక సేవా సమితి ద్వారా ప్రజలకు సేవ జేయుటం వారు రేపటి రోజున బాధ్యతగల పౌరులుగా దేశసేవకులుగా తయారగుటకు నాంది. మొదట ఇరుగుపొరుగువయిన వారితో ప్రారంభించి దేశ వ్యాప్తంగా సేవ చేయుటం విద్యార్థుల గురుతర బాధ్యత" అని స్థానిక ట్రయినింగు కళాశాల ప్రిన్సిపాలు శ్రీమతి ఎస్. కౌసల్య రాజమండ్రి ప్రభుత్వ కళాశాల సాంఘిక సేవాసమితి వార్షికోత్సవంలో ఉద్ఘాటించారు.

సభకు అధ్యక్షత వహిస్తూ కళాశాల ప్రిన్సిపాలూ, సమితి అధ్యక్షులు అయిన శ్రీ వంపర్తి రాఘవాచారి, ఈ సంవత్సరపు సమితి కార్యకలాపాలను వివరిస్తూ గత సంవత్సరం విరాళాల ద్వారా వసూలుచేసిన 3000 రూపాయలతో జేసుకారుణ్య సంఘ కుష్ఠు రోగ నివారణ లయంలో ఒక వార్డు నిర్మింపబడి ప్రారంభోత్సవమునకు సిద్ధంగాయున్నదని చెపుతూ అందులోనికి కావలసిన సామగ్రి నిమిత్తం మరి 2000 రూపాయలను ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు.

శ్రీమతి కౌసల్య సమితి సభ్యులకు సర్టిఫికేట్లను పంచారు.

కార్యదర్శి శ్రీ జి. రామకృష్ణ నివేదిక సమర్పించగా శ్రీ కె. లక్ష్మణస్వామి వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

రేపల్లెలో యోగ వ్యాయామ ప్రదర్శన

రేపల్లె, ఫిబ్రవరి 20: ఈ నెల 13 వ తేదీ సాయంత్రం పురపాలక సంఘమువారి పార్కులో శ్రీ నేతి వెంకటరమణగారి అధ్యక్షత శ్రీ గురె వీరరాఘవయ్యగుప్త తమ శిష్యులు మోహనరావు జగదీశ ప్రసాద్ లతో యోగవ్యాయామ విద్య ప్రదర్శించారు. నేతిక్రియ, ధవుతి, త్రినాసికాక్రియాసాధనా వెదలగు కటినతర యోగములను ముచ్చటగొలుపునట్లు ప్రదర్శించిరి. ఆచార్య వీర రాఘవయ్య గుప్తగారు వృద్ధులయ్య ఇనువగొలుపుతెంపుట ప్రేక్షకులలో తీవ్ర వంచలనము కలిగించినది.

పురపాల సంఘం వారు శ్రీ గుప్త వారికి పొడసన్మానం జరిపారు.

గణిత బోధన అభ్యాస పద్ధతులు

బందరులో శిక్షణకేంద్రం నిర్వహణ

బందరు, ఫిబ్రవరి 20 : గణిత బోధన అభ్యాస పద్ధతులపై ఉపకరణములు శిక్షణా కేంద్రం ఈ నెల 7 వ తేదీన జిల్లా విద్యాశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వెంకయ్యచే ప్రారంభించబడి 12 వ తేదీతో శిక్షణ తరగతులు పూర్తయ్యాయి. ముగింపు సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. చక్రధరరావు అధ్యక్షత వహించి బోధన ఉపకరణముల ప్రదర్శనాలకు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ దేవర కొండ సత్యనారాయణమూర్తి ప్రసంగించారు. గవర్నమెంటు ట్రయినింగ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. డి. యస్. విశియమ్సు శిక్షణ కేంద్రం నిర్వహించారు. శ్రీ సూర్యప్రకాశరావు వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

తాళ్ళరేవు సమితిలో అధికోత్పత్తి పథకం

వేసినగ ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు

యానాం, ఫిబ్రవరి 20: తాళ్లరేవు రేవు పంచాయతిసమితి ప్రాంతంలోని నీలపర్లి, పోలేకుర్రు గ్రామములో సమితి అధ్యక్షులు వనపల్లి "హామ్యుఫేక్చరింగు అసోసియేషన్" బొంబాయి వారి సహాయముతో అధికోత్పత్తి పథకముపై 75 ఎకరముల వేరుశనగ ప్రదర్శన క్షేత్రములు ఏర్పాటు చేయబడినవని వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ పి. ఎస్. వి. రామారావు, గ్రామస్థాయికార్యకర్త బి.భాస్కరరావు రైతులకు సలహా ఇచ్చుచున్నారు.

ఈ ప్రదర్శన కార్యక్రమమునకు పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ బిరుదా మూర్యనారాయణ బ్లాకు అభివృద్ధి అధికారి శ్రీ ఎం. బ్రహ్మానందరావు తోడ్పడిరి.

ఏలూరులో టాగూర్ గ్రంథాలయం వార్షికోత్సవం

ఏలూరు, ఫిబ్రవరి 20 : స్థానిక శ్రీ టాగూర్ గ్రంథాలయంలో డాక్టర్. వై. వి. రామరావు అధ్యక్షతన ఇటీవల గ్రంథాలయ సర్వసభ్య సమావేశం జరిగింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ దాసరి రంగారావు సమర్పించిన 65వ సంవత్సర జమా ఖర్చుల నివేదికను చర్చించి ఆమోదించారు. నూతన సంవత్సరమునకు శ్రీ పైండా వెంకటరత్నంను గౌరవాధ్యక్షులుగాను శ్రీ బొజ్జా రామారావును అధ్యక్షులుగాను, శ్రీయుతులు బోధ సూర్యనారాయణ, అమందాల అప్పారావు ఉపాధ్యక్షులుగాను, శ్రీ దాసరి రంగారావు ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ వారాడ రామారావు సహాయ కార్యదర్శిగాను మరి నలుగురు సభ్యులతో కూడిన కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

గ్రంథాలయాలఅభివృద్ధి

తూర్పుగోదావరి జిల్లా ఎల్. ఎల్. ఎ. సంస్థ కృషి

కాకినాడ, ఫిబ్రవరి 20 : తూర్పు గోదావరి జిల్లా ఎల్. ఎల్. ఎ. వారి ఆధ్వర్యమున పరవరంలో నూతనంగా ప్రారంభించిన బ్రాంచి గ్రంథాలయమునకు 15వ తేదీన పెద్దాపురం సమితి అధ్యక్షులు కాకినాడ కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ పంతం రాజారావు లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరిపారు.

గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ లోట సర్వరాయుడు స్వాగతం చెప్పారు. గ్రంథాలయ సంస్థ సభ్యులు శ్రీ కొప్పూరు అదిరెడ్డి వతాకావిష్కరణ జరిపారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన సభకు శ్రీ గెడ్డం గంగాధరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ రాజారావు ప్రసంగిస్తూ గ్రామస్థులు యీ సదవకాశాన్ని వినియోగించుకొని గ్రంథ పఠనమును వృద్ధి చేసుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

తరువాత గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ కె. వి. రమణమూర్తి ప్రసంగిస్తూ ఈ నెల 8వ తేదీ నుండి నేటివరకు 8 గ్రంథాలయములను యీ జిల్లాలో స్థానిక గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యమున ప్రారంభించుట జరిగిందని అన్నారు. ఈ గ్రంథాలయము కాక మిగిలిన గ్రంథాలయములను, మామిడికుదురు, శేనపల్లి, ఉప్పాడ, వెల్ల, భీమవరపల్లి, రావులపాలెంలో ఏర్పాటు చేశారు. యింకను అయిదు గ్రంథాలయములను ప్రారంభించుటకు ప్రభుత్వము వారి అనుమతికి చేచి ఉన్నట్లు చెప్పారు.

శ్రీ కొప్పూరు ఆదిరెడ్డి, శ్రీ మహధర జగన్మోహనరావుగార్లు ప్రసంగించారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ సర్వారాయుడు వందన సమర్పణ చేశారు.

గుంటూరు స్టేషనరీ ఫ్యాన్సీ వర్తక సంఘం

గుంటూరు, ఫిబ్రవరి 20: గుంటూరు పట్టణ ఫ్యాన్సీ, స్టేషనరీ, జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ పంచమ వార్షికోత్సవము శాసన సభ్యుడు డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ పాట్టిరాఘవరావు స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ కె. వి. రత్నం వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీ చలపతిరావు మాట్లాడుతూ వర్తకులు, వర్తక సంఘములు సంఘటిత పడవలసిన అవశ్యకతను గూర్చి వక్కాణించారు. శ్రీయుతులు బి. వి. సూర్యనారాయణమూర్తి, వేమూరి గుర్నాథం, యస్. వరహాలరావు, పచ్చిపులుసు రామలింగం, నేదు వర్తక సమాజం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గూర్చి ప్రస్తావించి వాటిని పరిష్కరించవలసిన అవశ్యకతను గూర్చి ప్రసంగించారు. శ్రీ పి. పి. ఆంజనేయులు సందేశములను చదివారు. శ్రీ పి. యస్. ఆర్. ఆంజనేయశర్మ నూతన సభ్యులను సభకు పరిచయం చేశారు. శ్రీ కె. మహేశ్వరరావు వందన సమర్పణచేశారు.

ఉదయము శ్రీ పచ్చిపులుసు రంగనాయకులు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశములో యీ క్రింది వారిని నూతన సంవత్సరమునకు కార్యవర్గమునకు ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ దుడ్డు మోహన్‌రావు, ఉపాధ్యక్షులు: శ్రీ చీదెళ్ల గరుడాచలం, కార్యదర్శి: శ్రీ పచ్చిపులుసు రామలింగం., సహాయ కార్యదర్శి: శ్రీ పాట్టి రాఘవరావు, కోశాధికారి: శ్రీ పి. యస్. ఆర్. ఆంజనేయశర్మ.

గుంటూరు జీవరక్షా సంఘం

గుంటూరు, ఫిబ్రవరి 20 : గుంటూరు జీవరక్ష సంఘానికి రానున్న సంవత్సరానికి (1966—67) కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు.

సర్వశ్రీ దామరాజు వెంకటేశ్వరరావు (అధ్యక్షులు) శ్రీ కొల్లి బసీవిరెడ్డి, శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (ఉపాధ్యక్షులు) శ్రీ మోదుమల్ (కార్యదర్శి) శ్రీ రఘునాథమల్ జైన్, శ్రీ పీలా రామకృష్ణ (సహాయ కార్యదర్శులు) శ్రీయుతులు గుడివాడ పుల్లారావు, పి. జనార్దనరావు, ప్రేమ్ చంద్ మాలాజీ, హీరాలాల్ జైన్, హాన్. సిద్దలింగప్‌గౌడు, గోడవర్తి ముక్తేశ్వరరావు, డా. సత్యదేవు అక్బర్ అలీ, నిమ్మరాజు వెంకటేశ్వరరావు, [illegible] మోహనరంగారావు, మోహన్‌లాల్‌జీ (కార్యవర్గ సభ్యులు).

తాష్కెంట్ ఒప్పందం

తెనాలిసభలో నిరసన

తెనాలి, ఫిబ్రవరి 20: తాష్కెంట్ ఒప్పందానికి తీవ్ర నిరసన తెల్పుతూ దేశ రక్షణ దృష్ట్యా అట్టి ఒప్పందాన్ని రద్దు గావించాలని" రాష్ట్ర జనసంఘ కార్యదర్శి వి. ఎల్. ఎన్. వెంకట్రాపయ్య జనసంఘ అధ్యర్యాన తెనాలివివేకానందచౌకిలో శ్రీ గొల్లపూడి చంద్రమౌళీశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

స్థానిక జనసంఘ నాయకులు శ్రీ జొన్నామల వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు.

సర్వశ్రీ జి. వి. యల్. నరసింహారావు, యల్. వి. పి. ఆర్. విటలేశ్వరశర్మ, ఆర్. శ్రీనివాసాచార్య, ప్రసంగించిన పిదప శ్రీ ఎ. ఎస్. ఎన్. హేమవంతరావు వందన సమర్పణ చేశారు.

సభా పూర్వం ముఖర్జీహాలులో జరిగిన జనసంఘ కార్యకర్తల సభలో కూడ రాష్ట్ర కార్యదర్శి శ్రీ వి. యల్. యస్. వెంకట్రాపయ్య ప్రసంగించారు.

జగ్గయ్యపేటలో నిరసన

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20 : కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలో ఇటీవల భారతీయ జనసంఘ పట్టణ కమిటీ అధ్యర్యమున డాక్టరు కొడాలి నాగేశ్వరరావు (పట్టణ జనసంఘ అధ్యక్షులు) గారి అధ్యక్షతన సభ జరిగింది.

సభలో శ్రీ ఎం. ఎల్. నరసింహారెడ్డి (ప్రదేశ్ జనసంఘ మాజీ కార్యదర్శి) శ్రీ కీసర యోగానందశర్మ (తాలూకా జనసంఘ అధ్యక్షులు) గారలు మాట్లాడుతూ తాష్కెంట్ ఒప్పందాన్ని విమర్శించారు. శ్రీ సంకా జనార్దనరావు (పట్టణ జనసంఘ కార్యదర్శి) వందన సమర్పణతో సభ ముగిసినది.

బందరులో ఏకపాత్ర అభినయం పోటీలు

బందరు, ఫిబ్రవరి 20 : రాష్ట్ర స్థాయిలో 'దుర్యోధన' (మయ సభ) ఏకపాత్రాభినయ పోటీలు మే నెలలో యిక్కడ నిర్వహించేందుకు, నిర్ణయిస్తూ స్థానిక జనతా ఆర్టు థియేటర్సు కార్యవర్గం ఇటీవల సమావేశంలో తీర్మానించింది.

గత ఏడాది తమ వార్షికోత్సవం సందర్భంలో వీరు 'హరిశ్చంద్ర' ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహించారు.

ఈ సంవత్సరం నిర్వహించే 'దుర్యోధన' పాత్ర పోటీలకు ప్రవేశ రుసుం రు 10లుగా కూడా నిర్ణయించారు. పాల్గొన దలచిన వారు కార్యదర్శి శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు, నిజాంపేట, బందరుకు మార్చి 20 లోగా తెలియ జేయాల్సి ఉంటుంది. (స్వ. వి)

చలనచిత్రరంగంలో అభివృద్ధికి సర్వతోముఖ కృషి

కాసు బ్రహ్మానందరెడ్డి హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : "చలనచిత్ర కళారంగంలో, ఇతర కళల వలె ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభ్యుదయాన్ని సాధించడానికి తెలుగు కళాకారులందరూ ఎట్టి తరతమ భేదాభిప్రాయాలు లేకుండా ఐకమత్యంతో కృషి చేయవల్సిందిగా" రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

నేటి మధ్యాహ్నం ఎన్. ఏ. టి. సంస్థవారి నూతన చిత్రం శ్రీ కృష్ణ పాండవీయం మంత్రులకు, శాసన సభ్యులకు, అధికార, అనధికారులకు స్థానిక దీపకు మహాలలో ప్రత్యేకంగా ప్రదర్శింపబడిన సందర్భంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

చిత్ర ప్రదర్శనానంతరం ఏర్పాటైన సభకు రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రారంభోపన్యాసంలో నేటి సమాజంలో పౌరులను విజ్ఞానవంతులను, వివేక వంతులను చేయగల చిత్రాల నిర్మాణం అవసరమని చెప్పారు. సంఘంలో ఉంటున్న మూడ నమ్మకాలను ఈర్ష్య, విద్వేషాలను రూపుమాపేటందుకు చిత్రాలు తోడ్పడాలని ఆయన అన్నారు. దక్షిణభారత దేశంలో నటసామ్రాట్ శ్రీ యన్. టి. రామారావు సంఘంలో ఎప్పుడు ఎటువంటి క్లిష్ట పరిస్థితులు ఏర్పడినా, తోచిన విధంగా సహాయపడుతున్నారని పేర్కొంటూ అందుకు శ్రీ రామారావుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ నటుని ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ పాండవీయం వంటి ఉత్తమ చిత్రాలు యింకా రాగలవని ఆశిస్తున్నామని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ రామారావు రామాయణ, భారత, భాగవత గాథలను కూడా చిత్రీకరించి ఆంధ్రప్రజలకు అందజేయుగలరని ఆకాంక్షను వెలిబుచ్చారు.

ఈ సభలో కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ,దివాకర్ల వేంకటావధాని,జమ్మలమడక మాధవశర్మ, శ్రీ పాదకృష్ణమూర్తి శాస్త్రి, జంధ్యాల పాపయ్యశాస్త్రి, శ్రీమతి యశోదారెడ్డి, సముద్రాల ముప్పన కవులందరు చిత్రాన్ని ప్రశంసిస్తూ ప్రసంగించారు.

శ్రీ మాధవశర్మ నాటకశకలపై తాము రచించిన 15 వందల పుటల గ్రంథాన్ని శ్రీ శ్రీ రామారావుకు ఈ సందర్భంలో అంకితం చేశారు.

ప్రారంభంలో శ్రీ చదలవాడ పిచ్చయ్య స్వాగత వచనాలు పలికారు.

శ్రీ రామారావు ఉపన్యాసకులకు పుష్పమాలలు అందజేశారు.

ఎస్. ఎస్ వాసన్‌కు నవయుగ ఫిలింస్ తేనీటి విందు

విజయవాడ, ఫిబ్రవరి 20 : ఆంధ్రజాతుకు శతదినోత్సవం చేసుకున్న సందర్భంలో గత సాయంకాలం ఆ చిత్ర నిర్మాత, జెమినీ అధినేత శ్రీ ఎస్. ఎస్. వాసన్ గౌరవార్థం నవయుగ ఫిలిమ్స్ వారు, స్థానిక 'ఫిలిమ్స్ ఛాంబర్' ఆవరణలో తేనీటివిందు చేశారు. "వాణి ఉన్న చోట వాణిజ్యం వల్కడంటారు కాని ఆ రెంటినీ సమన్వయ పర్చుకుని ప్రతి చిత్రంలోను ఘన విజయాన్ని సాధిస్తున్న నిర్మాత" సమర్థతను ప్రశంసిస్తూ, డా. నారాయణరెడ్డి ప్రసంగించారు. శ్రీ వాసన్‌కు శ్రీ ప్రకాశరావు స్వాగతవచనం సమర్పించారు. ఆహూతులకు నవయుగ ఫిలిమ్స్ తరపున శ్రీయుతులు కె. శ్రీనివాసరావు, పి. చంద్రశేఖరరావులు స్వాగతం చెప్పారు.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఖుద్దూస్ ప్రసంగించారు. సభకు పలువురు ప్రముఖులు నటీనటులు కాంతారావు, దేవిక, రాజనాల, అల్లురామలింగయ్య, మిక్కిలినేని ప్రభృతులు, దర్శకులు శ్రీ వేదాంతం రాఘవయ్యలు హాజరైనారు. శ్రీ కె. సరసయ్య వందన సమర్పణ చేశారు.

—:o:—

విజయవాడలో రథోత్సవం

లక్షమందిచే సందర్శన

విజయవాడ, ఫిబ్రవరి 20: మహాశివరాత్రి సందర్భంగా నేడు సాయంత్రం శ్రీ బ్రమరాంబమల్లేశ్వరస్వామి, శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి, శ్రీ గంగాపార్వతీసమేత పసంత మల్లికార్జునస్వామి, శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వాములవార్లను రథముమీద వుంచి అతి వైభవముగా ఉత్సవము జరుపబడినది.

ఈ ఉత్సవాలలో లక్షమంది భక్తులు పాల్గొన్నారు. యీ ఉత్సవ కార్యక్రమము శ్రీ కన్యకాపరమేశ్వరి అన్న సత్రం కమిటీ వారిచే జరుపబడినది.— ఉత్సవానంతరం యిందుకు తోడ్పడిన అధికారవర్గములకు సత్రం కమిటీ అధ్యక్షులు శ్రీ బయనవీర రాఘవరావుగారిచే సత్కారము జరుపబడినది. సత్రము కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ గంధి లక్ష్మణస్వామివందన సమర్పణము చేశారు.

ఈ రోజు పొరుగూరు జనులకు భోజనము ఏర్పాటు జరిగినది.

శ్రీ అభేదానందస్వామికి సన్మానం

విజయవాడ, ఫిబ్రవరి 20 : ఇటవ్యాడి క్రొత్త గుళ్లలో గీతోపన్యాసములుచేసి అశేష జనాన్ని ఆకర్షించిన శ్రీ అభేదానందస్వామివారికి శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి (ఎం.ఎల్.సి.) అధ్యక్షతన ఘన సన్మానం జరిగింది. పురజనుల తరపున శ్రీ స్వామి వారికి రు. 10,116 లు శ్రీ అనుములసెట్టి శ్రీరాములు ద్వారా సమర్పించబడింది.

శ్రీ తాడికొండ సుబ్బారావు సన్మానపత్రం సమర్పించారు. శ్రీ బయ్యన శీమయ్య కాశీరు శాలువ, నూతనవస్త్రాలు సమర్పించి సత్కరించారు. శ్రీయుతులు అన్నాప్రగడ లక్ష్మీనారాయణ, గురె సత్యనారాయణగుప్త, అప్పనపల్లి సుబ్బారావుగుప్త, శ్రీమతి భూపాటి రాజ్యలక్ష్మమ్మ ప్రసంగించారు. శ్రీ స్వామి వారు సభ్యులను ఆశీర్వదించారు. శ్రీ గంధి లక్ష్మణస్వామి వందనసమర్పణ చేశారు.

పురప్రముఖులు శ్రీ ఆలపాటి రామమూర్తి శ్రీ స్వామివారి ఆశ్రమ నిర్మాణానికి రు.2500 సమర్పించారు. శ్రీ పోరుగంటి పాండురంగారావు నూతనవస్త్రాలు సమర్పించి సత్కరించారు.

విజయవాడ హోటల్ వోనర్సు అసోసియేషన్

విజయవాడ, ఫిబ్రవరి 20: విజయవాడ హోటల్ వోనర్సు అసోసియేషన్ నవమ వార్షికోత్సవ సందర్భంలో యిక్కడ దుర్గా భవనంలో శ్రీ పి. మాధవరావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో శ్రీయుతులు కె. వి. గోపాలరావు (అధ్యక్షులు) ఎం. వెంకటేశ్వరరావు, డి లక్ష్మీబ్బర్సు, (ఉపాధ్యక్షులు) పి. ముత్యాలరావు (కార్యదర్శి) కె. బ్రహ్మయ్య, వి. వెంకటరావు (సంయుక్త కార్యదర్శులు) పాచ్. టి. వాసుదేవరావు (కోశాధికారి)గా ఎన్నికైనారు. మరో 8 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

విజయవాడ పట్టణ ప్రజాసోషలిస్టు పార్టీ ఎన్నికలు

విజయవాడ, ఫిబ్రవరి 20: విజయవాడ పట్టణ ప్రజాసోషలిస్టు పార్టీకి శ్రీయుతులు డి.

రాబడితోపాటు ఖర్చు పెరుగుదల

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికస్థితి ఆర్థిక మంత్రి సమీక్ష

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 21: ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేడు 1966–67 రాష్ట్ర బడ్జెట్టు సమావేశాలలో ప్రతిపాదిస్తూ చేసిన ప్రసంగం పూర్తిపాఠం ఇది:

రాష్ట్ర ఆర్థికపరిస్థితి

సంవత్సరపు మొదటిభాగంలో రాష్ట్రపు పూర్వజులు ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగానే వుండిగాని, ఆ తర్వాత పాకిస్తాన్ దుర్మార్గ ప్రతిఘటనలనూ, దేశంలోనూ, రాష్ట్రంలోనూ, వానలు కురవక పోవటం ప్రతికూలతలనూ ఆర్థిక పరిస్థితి బాగా దెబ్బతీస్తుంది. రక్షణ కార్యక్రమాల వలన మొత్తం ఆర్థిక ద్రవ్య వనరులు తగ్గి పోవటం వలన అభివృద్ధి ప్రణాళికలు కూడా మొత్తంమీద దెబ్బతిన్నయ్. సంపర్కణ జరుగుతున్న ప్రాంతానికి కొంత దూరంగా వున్నప్పటికీ, ఈ అనుకోని సంఘటన వలన ఏర్పడిన కష్టాలను, సమస్యలను ఆంధ్రప్రదేశ్ కూడా తురిగిని పంచుకొన్నది.

బాతాపరక పరిస్థితులు: రాష్ట్ర మంతటా కొంచెం వర్షం ఋతువులు వ్యర్థ మైపోయి చెప్పవచ్చు. ముఖ్యంగా తూర్పు వర్షాలు కురవక పోవటం పరిస్థితిని చెప్పాలి. తత్ఫలితంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఆరోపు పంటలకు: డబ్బు పంటలకు రెండింటికీ తీవ్ర నష్టం కలిగింది. ఆంధ్రలోని అనంతపురం, చిత్తూరు జిల్లాలు, తెలంగాణాలోని ఖమ్మం, నల్గొండ జిల్లాలు మరీ నష్టపడినై.

పారిశ్రామిక ఉత్పత్తి: జాతీయ అత్యవసర పరిస్థితి, పరపతి పొదుపుల విషయంలో ప్రతిబంధకాలు, తయారైన పరకుల రవాణాలు బుద్బుదాలు. ఇన్నీ ఉన్నా పారిశ్రామిక ఉత్పత్తి 1964లో కన్నా అధికంగా వుంది. అనేకపరిశ్రమల్లో ఉత్పత్తి సామాన్యంగా పెరుగుదలనే చూపించింది.

కార్మిక పరిస్థితి: కార్మిక పరిస్థితి గత సంవత్సరంకన్నా కొంత మెరుగ్గా వుంది. గత సంవత్సరంలో పని ఆగిపోయిన సందర్భాల సంఖ్య 120 వుంటే ఈ సంవత్సరం ఆ సంఖ్య 113 మాత్రమే. 1964లో ఈ విధంగా 84,382 మంది కార్మికులు పని అవటం జరిగితే, 1965లో 31,034 మంది మాత్రమే పని అవటం జరిగింది. గత సంవత్సరంలో నష్టమైన కార్మిక–రోజులు 5,17,894. 1965లో 4,91,780 రోజులు మాత్రమే.

ఉద్యోగ పరిస్థితి: ఉద్యోగాల పరిస్థితి కూడా బాగానే ఉంది. కొన్ని రోజుల్ల ప్రభుత్వ ఆర్థికంలో ఉద్యోగ విషయాలకు ఏర్పాట్లు చేయబడినై. ఇందుమూలంగా పరిస్థితి మెరుగైంది. గత సంవత్సరం ఉద్యోగాలు పొందిన వారి సంఖ్య 20,769. 1965లో 23,683 మంది ఉద్యోగాలు సంపాదించుకున్నారు. స్థానికేతర రంగంలో కూడా ఉద్యోగాల సంఖ్య పెరిగింది— 1964లో 1841 మందికి, 1965లో 2,811 మందికి ఉద్యోగాలు దొరికినై.

టోకు ధరలు: గత సంవత్సరంతో పోల్చి చూస్తే, 1965లో టోకు ధరల సూచిక అటూ ఇటూగా, మిశ్రమంగా ఉంది. ఉదాహరణకు ప్రభుత్వం అనుసరించిన నిబంధనల ఫలితంగా బియ్యం, గోధుమ ధరలు తగ్గుముఖం చూపినై. కాని వెల్లకొన్ను, బజ్రా, జొన్న, పప్పు ధాన్యాల విషయంలో ధరలు పెరిగినై. పంచదార చెరకు ధర సూచిక 16 శాతం తగ్గింది. కాని పంచదార ధరలు 0.9 శాతం పెరిగినై. మానవ విత్తుల ధరలు కూడా పెరిగినై— కొబ్బరి విషయంలో 40 శాతం, వేరుపెసర విషయంలో 20 శాతం. ఇక మిగతా పప్పుల టోకు ధరల విషయంలో ధరల దోరణాలు మిశ్రమంగా ఉన్నయ్— కొన్ని సందర్భాలలో పెరుగుదల, కొన్ని సందర్భాల్లో తరుగుదల.

1964-65 లెక్కలు

1964—65 సంవత్సరపు సవరించిన అంచనాలను రూపొందించేటప్పుడు అనుకున్నట్లుగానే రెవిన్యూ వసూళ్ల మొత్తం నికరంగా ఆ సంవత్సరానికి రూ. 142.69 కోట్లు ఉంది. అంతేకాదు ఖర్చు సవరించిన అంచనాల్లో అనుకున్న దానికన్నా, రూ. 11.98 కోట్లు తగ్గింది. అంటే రూ. 4.44 కోట్లు రెవిన్యూ మిగులు లభించిందన్నమాట. ప్రణాళిక పథకాలు ఇతర పథకాలు ఈ రెండు విధాల పథకాలపై పెట్టుబడి వినియోగం రూ. 43.42 కోట్లు దాకా ఉంది. అప్పు, డిపాజిట్లు, బుణాలు వగైరాలకు సంబంధించిన అప్పు పద్దు వ్యవహారాల మూలంగా నికరంగా రూ. 37.14 కోట్ల రాబడి లభించింది. ఆ విధంగా ఆ సంవత్సరం రూ. 6.13 కోట్ల రొక్కపు నిల్వతో ముగిసింది.

1965-66 సవరించిన అంచనాలు

1965—66 బడ్జెట్ అంచనాల ప్రకారం మొత్తం రెవిన్యూ రూ. 154.53 కోట్లు. ఖర్చు రూ. 161.23 కోట్లు. రెవిన్యూ లోటు కింద తరుగు రూ. 6.70 కోట్లు. రెవిన్యూ వసూళ్లు రూ. 152.35 కోట్లు ఉండగలవని ఇప్పుడు అనుకుంటున్నాం. మరి ఖర్చు రూ. 165.86 కోట్లకు పెరిగింది. ఇందుమూలంగా ఆ ఏడాది తరుగు మనూరు రూ. 13.51 కోట్లు ఉండవచ్చు. మూడు రివిన్యూ కింద రూ. 5.17 కోట్ల తరుగుదల, ప్రణాళిక పథకాల కేంద్ర గ్రాంట్లు కింద రూ. 2.25 కోట్ల తరుగుదల, అదనంగా వసూలైన రూ. 5.24కోట్లు ఈ కారణాల మూలంగా రెవిన్యూలో రూ.2.18కోట్ల తరుగు ఏర్పడింది. అదనంగా అనుకున్నట్లు అభివృద్ధి చేయటానికై చేసిన కేటాయింపులు రూ. 1.29 కోట్ల నుంచి రూ. 2.43 కోట్లదాకా పెరిగిన వలన ఏర్పడింది. అంటే అదనంగా రూ.1.14కోట్ల నుఖర్చుపెట్టవలసిఉంటుంది ఈ మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం సమకూరు కోవలసి ఉంటుంది.

(4) దేశంలోని ద్రవ్యపరిస్థితులు సంతృప్తికరంగా లేకపోవటం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ మొదట్లో అనుకున్నప్రకారం బహిరంగ ఋణాలను సేకరించే ప్రయత్నాన్ని విరమించుకోవలసివచ్చింది. ఈ రెండు ఋణాల కింద వికరవు వసూళ్లలో రూ. 3.9 కోట్ల తరుగుదల ఏర్పడింది.

(5) ప్రణాళిక వనరులలో తరుగుదల— రూ. 10.38 కోట్లు.

దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక రాజకీయ పరిస్థితుల ప్రభావం కూడా చాలావరకు 1965—66 సవరించిన అంచనాలపై పనిచేసింది. ప్రభుత్వ ఖర్చులో పొదుపు చేయటానికి, ఆర్థిక వనరులను మెరుగుపరిచి కొనటానికి తగు విధానాలను రూపొందించటం జరిగింది. వీటిలో కొన్నిటిని గురించి మాత్రం చెపుతాను.

(అ) క్రియారంగంలో పనికోసం అవసరమైన సందర్భాల్లో తప్ప అదనంగా కొత్త ఉద్యోగాలను నిషేధించటంతోపాటు, అన్ని ఆఫీసుల సిబ్బందిలో 100 కి 10 పోస్టు మేరకు తగ్గింపుచేయాలని ఉత్తరువులు జారీచేయటం జరిగింది. అలా ఏర్పడే మిగులు సిబ్బందిని సివిల్ సప్లైస్ వగైరా శాఖల్లో వినియోగించటం జరుగుతుంది.

(ఆ) ఆఫీసుల అత్యవసర ఖర్చులు వగైరాకింద కూడా ఖర్చును 10 శాతానికి తగ్గించాలని ఆదేశించటం జరిగింది.

(ఇ) మోటారుకార్లు కొనుగోలును ఆపివేసిందిగాను, ఇప్పటి కార్లపై పెట్రోలు వగైరా ఖర్చును అదుపులో పెట్టవలసిందిని వివిధ శాఖలకు తెలియజేయడం జరిగింది.

(ఈ) ఇంకా ప్రారంభించని కట్టడాల నిర్మాణాన్ని వాయిదావేయటం, అప్పుడే పని జరుగుతున్న సందర్భాల్లో ఖర్చువేగాన్ని తగ్గించటం.

(ఉ) దిగువ సూచించిన రేట్ల ప్రకారం ప్రొటోకాల్ విధికి ప్రభుత్వ ఉద్యోగులం దరూ అదనంగా చెల్లించాలి.

వెలకు రూ. 600 వరకు జీతాలున్న ప్రభుత్వ ఉద్యోగులు— అదనపురేటు : 0%

వెలకు రూ. 600—1000 మధ్య జీతాలున్న ప్రభుత్వ ఉద్యోగులు— అదనపు రేటు... 0%

వెలకు రూ. 1000 కి పై జీతాలున్న ప్రభుత్వ ఉద్యోగులు— అదనపు రేటు 0%

1966-67 బడ్జెటు అంచనాలు

సవరించిన అంచనాలను ఏ పరిస్థితుల్లో రూపొందించామో పైచెప్పాం. ఇపుడికే నేను వివరించాను. వచ్చే సంవత్సరం పరిస్థితులు బాగుపడగలవని, 1965—66లోలాగా దేశాన్ని క్లిష్టమైన ఆర్థిక రాజకీయ పరిస్థితులు ఎదుర్కొనవని అనుకుంటున్నాం. అయితే ఖర్చును తగ్గించే విధానాలను పటిష్టంగా అమలు జరుపుతూనేవుంటాం. వీటి పూర్తి ఫలితాలు 1966—67 లో నిర్ణయించవచ్చు నని ఆశిస్తున్నాం.

రెవిన్యూ వసూళ్లు:— బడ్జెట్ ప్రకారం మొత్తం రెవిన్యూ రూ. 174.24 కోట్లు (సవరించిన అంచనాల ప్రకారం రూ. 152.35 కోట్లు). కింది ముఖ్యపద్దులకింద పెరుగుదల లభించింది.:

	(రూ. కోట్లు)
రాబడిపన్ను...	0.12
భూమి రివిన్యూ...	4.78
రాష్ట్ర ఎక్సైజులుసుంకాలు...	0.71
మోటారుబండ్లపై పన్నులు...	0.61
అమ్మకం పన్ను...	2.40
మిగతాపన్నులు, సుంకాలు...	0.65
పన్నేతర...	5.24
వ్యవసాయం...	0.34
కేంద్రప్రభుత్వ సుంకాలు...	4.16
కేంద్రంనుంచిసాయకగ్రాంట్లు...	1.74

రెవిన్యూఖర్చు: ఖర్చు బడ్జెట్ ప్రకారం మొత్తం వినియోగం రూ. 173.93 కోట్లు వుంటుంది. 1965—66 సవరించిన అంచనాల ప్రకారం ఈ మొత్తం రూ. 165.86 కోట్లుంది. వివరాలు:—

	సవరించిన అంచనాలు 1965—66	బడ్జెటు అంచనాలు 1966—67
(1) మామూలుఖర్చు	129.95	149.22
(2) రాష్ట్రప్రణాళిక పథకాలు	—27.99	—16.31
(3) కేంద్రంయూచించిన పథకాలు—	7.92	—8.40
	165.86	—173.93

1966—67 లో మామూలు ఖర్చులోని పెరుగుదల వివరాలు:

(1) ఇదివరకే ఆమోదించిన ఖర్చుకై కేటాయింపు— అంటే మూడవ ప్రణాళిక పథకాలను కొనసాగించటానికి, నిర్వహించటానికి అయ్యే నిత్యఖర్చు రూ. ... 14.5 కోట్లు.

కరువుభత్యంలో పెరుగుదల 1.6.1965 నుండి మంజూరు చేయబడింది. ఈ ఏడాది 8 నెలల్లో దాని ప్రభావం సవరించిన అంచనాల్లో ప్రతిబింబించింది. వచ్చే ఏడాది బడ్జెట్టులో పూర్తి సంవత్సరానికి కేటాయింపు చేయబడింది. సవరించిన అంచనా కన్న ఇది అదనంగా రూ. 2.5 కోట్లు ఉంటుంది.

(3) కింది పద్దుల కింద అధికమైన కేటాయింపులు:

(అ) జిల్లా పరిషత్తులకు, పంచాయితీ సమితులకు బోధనా గ్రాంట్లు: రూ. 56 లక్షలు.

(ఆ) రోడ్ల విస్తరణకై: రూ. 50 లక్షలు.

(ఇ) హైదరాబాదు పురపాలక సంఘానికి గ్రాంటు: రూ. 10 లక్షలు.

(ఈ) పాఠశాలల, కళాశాలల కట్టడాలకు గ్రాంట్లు: రూ. 20 లక్షలు.

(ఉ) రోగులకు ఆహారం, మందులతో పాటు హాస్పిటల్స్ అవసరాలు: రూ. 39 లక్షలు.

రివిన్యూ మిగులు: 1965—66లో రివిన్యూ తరుగు రూ. 13.51 కోట్లు ఉంటే, వచ్చే సంవత్సరపు అంచనాల బట్టి రూ. 31 లక్షల మిగులు ఉండవచ్చునని అనుకుంటున్నాం.

పెట్టుబడి వినియోగం: 1966—67లో పెట్టుబడి వినియోగపు ముఖ్యాంశాలు:—

	(రూ. కోట్లు)
నీటి పారు:	
నాగార్జునసాగర్ ప్రాజెక్టు	8.20
కర్నూలు—కడప కాలవ	0.12
తుంగభద్ర ఎగువ కాలవ	1.98
పోచంపాడు ప్రాజెక్టు	1.20
తాండూ జలాశయం	0.43
విద్యుత్ శక్తి:	
ఎగువసీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం	2.48
శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి పథకం	4.50
బరిమెల ఆనకట్ట	1.75

ఈ విద్యుచ్ఛక్తి పథకాలు గాక, ఇంకా కొన్ని పథకాలు ఉన్నయ్. వీటిని రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ నిర్వహిస్తుంది. అందుకు తగిన కేటాయింపులు బుణాలు, అడ్వాన్సుల కింద చేర్చటం జరిగింది. ఈ పథకాలు:

దిగువసీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం.

కొత్తగూడెం థర్మల్ పవర్ స్కీమ్.

రామగుండం థర్మల్ పవర్ స్కీమ్.

పరిశ్రమలు:

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ: రూ. 1.05 కోట్లు.

పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలు:— రూ. 0.42 కోట్లు.

అప్పులు: ఇప్పటి ఆర్థిక సంవత్సరపు అసలు భవం దృష్ట్యా వచ్చే ఏడాది బహిరంగ మార్కెటు ద్వారా అప్పులు ప్రభుత్వం సమీకరించుకోవలసి వస్తుంది. ఇదివరకే ఆమోదించిన ఖర్చుకై కేటాయింపులు— అంటే మూడవ ప్రణాళిక పథకాలను కొనసాగించటానికి, నిర్వహించటానికి అయ్యే నిత్యఖర్చు రూ. ... 14.5 కోట్లు.

కరువుభత్యంలో పెరుగుదల 1.6.1965 నుండి మంజూరు చేయబడింది. ఈ ఏడాది 8 నెలల్లో దాని ప్రభావం సవరించిన అంచనాల్లో ప్రతిబింబించింది. వచ్చే ఏడాది బడ్జెట్టులో పూర్తి సంవత్సరానికి కేటాయింపు చేయబడింది. సవరించిన అంచనా కన్న ఇది అదనంగా రూ. 2.5 కోట్లు ఉంటుంది.

(3) కింది పద్దుల కింద అధికమైన కేటాయింపులు:

(అ) జిల్లా పరిషత్తులకు, పంచాయితీ సమితులకు బోధనా గ్రాంట్లు: రూ. 56 లక్షలు.

(ఆ) రోడ్ల విస్తరణకై: రూ. 50 లక్షలు.

(ఇ) హైదరాబాదు పురపాలక సంఘానికి గ్రాంటు: రూ. 10 లక్షలు.

(ఈ) పాఠశాలల, కళాశాలల కట్టడాలకు గ్రాంట్లు: రూ. 20 లక్షలు.

(ఉ) రోగులకు ఆహారం, మందులతో పాటు హాస్పిటల్స్ అవసరాలు: రూ. 39 లక్షలు.

రివిన్యూ మిగులు: 1965—66లో రివిన్యూ తరుగు రూ. 13.51 కోట్లు ఉంటే, వచ్చే సంవత్సరపు అంచనాల బట్టి రూ. 31 లక్షల మిగులు ఉండవచ్చునని అనుకుంటున్నాం.

పెట్టుబడి వినియోగం: 1966—67లో పెట్టుబడి వినియోగపు ముఖ్యాంశాలు:—

	(రూ. కోట్లు)
నీటి పారు:	
నాగార్జునసాగర్ ప్రాజెక్టు	8.20
కర్నూలు—కడప కాలవ	0.12
తుంగభద్ర ఎగువ కాలవ	1.98
పోచంపాడు ప్రాజెక్టు	1.20
తాండూ జలాశయం	0.43
విద్యుత్ శక్తి:	
ఎగువసీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం	2.48
శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి పథకం	4.50
బరిమెల ఆనకట్ట	1.75

ఈ విద్యుచ్ఛక్తి పథకాలు గాక, ఇంకా కొన్ని పథకాలు ఉన్నయ్. వీటిని రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ నిర్వహిస్తుంది. అందుకు తగిన కేటాయింపులు బుణాలు, అడ్వాన్సుల కింద చేర్చటం జరిగింది. ఈ పథకాలు:

దిగువసీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం.

కొత్తగూడెం థర్మల్ పవర్ స్కీమ్.

రామగుండం థర్మల్ పవర్ స్కీమ్.

పరిశ్రమలు:

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ: రూ. 1.05 కోట్లు.

పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలు:— రూ. 0.42 కోట్లు.

అప్పులు: ఇప్పటి ఆర్థిక సంవత్సరపు అసలు భవం దృష్ట్యా వచ్చే ఏడాది బహిరంగ మార్కెటు ద్వారా అప్పులు ప్రభుత్వం సమీకరించుకోవలసి వస్తుంది. ఇదివరకే ఆమోదించిన ఖర్చుకై కేటాయింపులు, తర్వాత సవరించిన కేటాయింపులుదిగువ నూచించబడినై.రూ. కోట్లు

అభివృద్ధి పద్దు	1965—66 మొదటి ప్రణాళిక	1965.66 సవరించిన ప్రణాళిక
వ్యవసాయకార్యక్రమాలు	16.05	—17.46
పశుకారం, పశుసంవర్ధకం	7.04	—5.94
నీటిపారు	26.24	—28.24
విద్యుచ్ఛక్తి	27.79	—28.29
పరిశ్రమలు, ఖనిజపరిశ్రమ	3.69	—3.64
రోడ్డురవాణా	4.14	—4.09
పాంథిక పనులు	14.84	—15.40
ఆరోగ్యాభివృద్ధి	0.54	—0.47

1966-67 వార్షిక ప్రణాళిక

మామూలు పరిస్థితుల్లో 1966—67 వార్షిక ప్రణాళిక మొత్తం రూ. 125 కోట్లు ఉండేది. కాని రక్షణ అవసరాలు ఆలోచన దిగుమతులు, కరువుభత్యంపై అదనపుఖర్చు, అనావృష్టివలన రివిన్యూనష్టం సహాయ కార్యక్రమాలపై ఖర్చు... వీటన్నిటి మూలంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఆర్థిక వనరులకు తాకిడి చాలా ఎక్కువైంది

	మొదటి ప్రణాళిక	రెండవ ప్రణాళిక	మూడవ ప్రణాళిక
1. వ్యవసాయం, పశుపోషణ, మత్స్య పరిశ్రమ, సమాజ వికాసం.	12.30	29.25	47.92
2. నీటిపారు			
(1) చిన్న నీటి పారు	*	8.12	29.51
(2) అయకట్టుల అభివృద్ధి			2.70
(3) భారీరకం, మధ్యరకం నీటిపారు	21.86	57.43	92.89
3. విద్యుచ్ఛక్తి	37.84	38.53	90.62
4. ఖనిజ పరిశ్రమ, ఇతర పరిశ్రమలు	1.15	10.15	15.34
5. రవాణా	3.43	9.53	16.84
6. విద్య	4.51	12.36	21.41
7. వైద్యం, ప్రజారోగ్యం, గృహవసతి అనాంబావతు సంక్షేమ పథకాలు	13.88	23.23	33.48
	94.97	188.60	350.71

* వ్యవసాయంలో కలిసి యున్నది.

మూడవ ప్రణాళిక వినియోగం మొత్తం రూ. 350.71 కోట్లను దిగువ సూచించిన విధంగా సమీకరించుకొనటం జరిగింది.:

1. ఇప్పటి రివిన్యూనుంచి మిగులు రూ. 12.60 కోట్లు.

2. కొత్తవన్నుల నుంచి రాబడి 47.16 కోట్లు.

3. ప్రభుత్వ సంస్థలు, ప్రజా సంస్థలు సేకరించే బహిరంగ మార్కెట్ అప్పులు రూ. 58.20 కోట్లు.

4. చిన్న పొదుపు పథకాల్లో నాటా రూ. 7.49 కోట్లు.

5. రిజర్వునుంచి తీసుకోటం వగైరాలతో సహా అదనాంబావతు పెట్టుబడి వనరుల్లు రూ. 5.07 కోట్లు.

6. రాష్ట్ర రంగంలో సమీకరించుకొనే మొత్తం వనరులు (1 నుండి 5 మొత్తం) రూ. 130.52 కోట్లు.

7. కేంద్ర సహాయం రూ. 220.19 కోట్లు. మొత్తం రూ. 350.71 కోట్లు.

1965 66 వార్షిక ప్రణాళిక

మొదట్లో రూపొందించిన 1965—66 వార్షిక ప్రణాళికలో రూ. 100.33 కోట్ల వినియోగం ఉద్దేశించబడింది. కాని ఏడాది గడుస్తున్న కొద్దీ వాగార్జున సాగర్(ప్రాజెక్టు తుంగభద్ర ఎగువకాలవ, విద్యుచ్ఛక్తి పథకాలు.. వీటి వినియోగ వ్యయాన్ని పెచ్చించటం అవసరం అని అన్పించింది.—ఇదివరకే అనేక మైన ఇతర పద్దులకింద చేయవలసిన వర్తు పద్దులున్నాయి ఉండనే ఉంటాయి.

అలాగా రంగాలకు మొదట్లో చేసిన కేటాయింపులు, తర్వాత సవరించిన కేటాయింపులుదిగువ సూచించబడినై.రూ. కోట్లు

అభివృద్ధి పద్దు	1965—66 మొదటి ప్రణాళిక	1965.66 సవరించిన ప్రణాళిక
వ్యవసాయకార్యక్రమాలు	16.05	—1746
పశుకారం, పశుసంవర్ధకం	7.04	—5.94
నీటిపారు	26.24	—28.24
విద్యుచ్ఛక్తి	27.79	—28.29
పరిశ్రమలు, ఖనిజపరిశ్రమ	3.69	—3.64
రోడ్డురవాణా	4.14	—4.09
పాంథిక పనులు	14.84	—15.40
ఆరోగ్యాభివృద్ధి	0.54	—0.47

1966-67 వార్షిక ప్రణాళిక

అందువలన 1966—67 వార్షిక ప్రణాళికను రూ. 79.25 కోట్లకు పరిమితం చేయవలసివచ్చింది. రూ. 50 కోట్లను సమకూరుస్తామని కేంద్రప్రభుత్వం మాట యిచ్చింది. రాష్ట్రప్రభుత్వం మిగతా రూ. 29.25 కోట్లను సమీకరించుకోవాలి. 1966—67 సంవత్సరం సహారు రూ. 11.68 కోట్ల తరుగు రొక్కపు నిల్వతో ముగుస్తుందని నేను ఇదివరకే చెప్పాను. అంటే ఉద్దేశించిన వినియోగానికి, 1966—67 లో అందుబాటు అయే వనరులకు మధ్యనున్న వ్యత్యాసాన్ని ఇది సూచిస్తుంది. ఇందులో ఇంచుమించు సగం భాగాన్ని గిల్ట్ ఎడ్జ్డ్ సెక్యూరిటీల ద్వారా భర్తీ చేసుకోవాలి. మిగతా సగభాగాన్ని, కరువుభత్యం సవరిస్తే, అవసరమయ్యే మొత్తాన్ని, అలాగే యస్. జి. ఒ. ల వేతన ప్రమాణాలను సవరిస్తే, అవసరమయ్యే మొత్తాన్ని ఖర్చులో పొదుపుచేసుకొని, భూమి రివిన్యూ, అమ్మకం పన్ను, మోటారుబండ్ల పన్ను వగైరాల పేకరణను బడ్జెట్‌లో ప్రతిపాదించిన దానికన్న ఎక్కువగా సేకరించుకొని భర్తీ చేసుకోవాలి. వచ్చేయేడాది పథకాలను అమలు జరపటానికి ఇది అత్యవసరం.

వ్యవసాయం

వ్యవసాయరంగ కార్యక్రమాలు పాలుగు విధాలుగా ఉంటాయి— వ్యవసాయ ఉత్పత్తి పరిశోధన, భూమి అభివృద్ధి, చిన్ననీటిపారు భూసార సంరక్షణ. 1965—66 లో ఈ పద్దులన్నిటి కింద మొత్తం ఖర్చు సుమారు రూ. 4.74 కోట్లు వుంటుంది. 1966—67 లో ఇందుకై రూ. 5.06 కోట్లు కేటాయించబడినై.

పాధ్యమైనంత స్వల్ప కాలంలో అధికంగా వ్యవసాయోత్పత్తిని పెంచేందుకై 1960—61 లో పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రారంభించిన తీవ్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం గడచిన ఆయిదేళ్లలో చురుగ్గా కొనసాగింది. 1964—65 లో అదనంగా 1,65,925 టన్నుల ధాన్యం పండింది. దీని విలువ రూ. 8.30 కోట్లు. పంచదార దిగుబడి కూడ 2,87,192 టన్నుల పెరిగింది. దీనివిలువ రూ. 1.5 కోట్లు. ఈ కార్యక్రమానికి సంబంధించిన మిగతా పంటల విషయంలో దిగుబడి 16నుంచి 30 శాతం వరకు పెరిగి, రైతాంగం ఆర్థికంగా బాగుపడ్డారు.

పత్తి, మానె విత్తులు, పంచదార, చెరకు సాగుకు వగైరాల్లాంటి డబ్బు పంటల విషయంలో మన రాష్ట్రానికి ముఖ్యస్థానం ఉంది. అందుకని డబ్బు పంటల వాణ్యాన్ని మెరుగుపరచి ఉత్పత్తిని అధికం చేసేందుకై శీఘ్రస్థాయిలో కృషి చేస్తాం.

కొబ్బరి ఎరువులు:— 1960—61లో కొబ్బరి ఎరువులను సుమారు 2 లక్షల టన్నులవరకు మాత్రమే పంపిణీ చేయటం జరిగింది. కాని ఆ తర్వాత ఈ పంపిణీ అధికం అవుతూనేవుంది. 1965—66లో అమ్మోనియం సల్ఫేట్ రూపంలో సుమారు 6 లక్షల టన్నుల నైట్రోజన్ ఎరువులను పంపిణీ చేయాలని ఉద్దేశించాం. అవసరమైనంత పరపతిని కేంద్ర ప్రభుత్వం సమకూర్చలేకపోవటంవలన ఈ ఎరువుల కొనుగోలుకు కేటాయించిన ఆర్థిక సదుపాయాల విషయంలో గత సంవత్సరమూ, ఈ ఏడాది కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటటం జరిగింది. ఒక్క పంపిణీకోసమేకాక, పరపతి పొదుపులను సమకూర్చటం కోసం కూడా సహకార సంఘాలను వినియోగించాలనే మరొక పథకం విచారణలో ఉంది. త్వరలో ఇదొక రూపం దాల్చవచ్చును.

అనావృష్టి: ఆహార పరిస్థితి

అనేక కారణాల కలయిక వలన ఏర్పడిన గడ్డు పరిస్థితిని ఎదుర్కొనటానికి రాష్ట్ర ప్రభుత్వాలూ, కేంద్ర ప్రభుత్వమూ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నయి. అమెరికా నుంచి, ఇతర దేశాల నుంచి ఆహార సహాయం వేగంగా లభించవచ్చు. ఈ విషయాలన్నిటి దృష్ట్యా పరిస్థితులను చక్కబరచుకొనవచ్చునని ప్రభుత్వం అశిస్తోంది.

ఇదివరకు చెప్పినట్లు, రాష్ట్రంలో చాలా జిల్లాలు అనావృష్టికి గురిఅయినై. అనాదిగా మన రాష్ట్రం బియ్యం, తదితర ఆహార ధాన్యాల విషయంలో మిగులు రాష్ట్రంగా ఉంటూ వస్తోంది. కాని ఈ అనావృష్టి ఫలితంగా 1966లో క్లిష్టమైన ఆహార పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తోంది.

సేకరణ: తొమ్మిది పరిహద్దు జిల్లాల్లోనూ, అంటే శ్రీకాకుళం, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, ఆదిలాబాదు, మెదక్, మహబూబ్‌నగర్, నిజామాబాదు జిల్లాల్లో ఉత్పత్తి దారుల నుంచి లెవీ ద్వారా ధాన్యాన్ని సేకరించే విధానం అమలులో ఉంది. ఇది కాక ఖరీఫ్ జిల్లాల్లోని మిల్లర్ల నుంచి బియ్యాన్ని సేకరించే మరొక వ్యూహ విధానమూ అమలులో ఉంది. ఉత్పత్తిదార్ల విషయంలో లెవీని పరిగా అమలు జరపటంలో నిర్వహణ యంత్రాంగం దృష్ట్యా కలుగుతున్న ఇబ్బందుల మూలంగా, మరికొన్ని ఇబ్బందుల మూలంగా ఇటీవల ఈ విషయం యావత్తు తిరిగి పరిశీలింపబడింది. బియ్యపు సేకరణను మిల్లర్లకు మాత్రమే పరిమితం చేయాలని నిబ్బయించటం జరిగింది.

ధాన్యం, బియ్యం లెవీ పథకాల కింద ఆహార ధాన్యాలను సేకరించటానికి ప్రభుత్వం తరఫున భారత ఆహార సంస్థ ఏజెంటుగా పనిచేస్తోంది. ఈ కార్పొరేషన్ డబ్బు ఇచ్చి పరుకును సేకరిస్తుంది. నిలవచేస్తుంది. ప్రభుత్వం ఆమోదించిన ధరల కనుగుణంగా ప్రభుత్వం ఆదేశించిన వ్యాపారులకు లేదా ఇతరులకు పరుకును విడుదల చేస్తుంది.

ప్రస్తుత తరుణంలో 2,68,447 టన్నుల బియ్యం, 6,042 టన్నుల ధాన్యం సేకరించబడినై. వీటిలో 1,07,000 టన్నుల బియ్యం, 5,825 టన్నుల ధాన్యమూ ఆహార కార్పొరేషన్ ద్వారా ఎగుమతి చేయబడినై. మిగతా పరుకును స్థానిక అవసరాలకు, పరుకును నిలవ చేసుకోవేందుకు వినియోగించుకోవటం జరుగుతోంది.

ఆమెలు జరపటం: రాష్ట్రం వెలువల బియ్యపు రవాణాను 1964 డిక్లేర్డ్ రాష్ట్రాలు (బియ్యపు ఎగుమతి నిబంధన) చట్టం కింద నియమబద్ధం చేయటం జరుగుతోంది. రాష్ట్రంలోపల బియ్యపు రవాణాపై కూడా కొన్ని నిబంధనలు నిర్దేశింపబడినై. ఆహార ధాన్యాలను, బియ్యాన్ని రాష్ట్రం నుంచి అన్య ప్రాంతాలకు దొంగచాటున చేరవేయటాన్ని అరికట్టటానికై 14 సంవార బృందాలను నియమించటం జరిగింది. ఇవికాక, చాలా తనిఖీ కేంద్రాలు కూడా ఏర్పాటు చేయబడినై.

ధరలు: బియ్యానికీ, ధాన్యానికీ టోకు, చిల్లర, గరిష్ట ధరలను నిర్దేశిస్తూ ప్రభుత్వం ధరల పదులపై పెట్టే ఉత్తర్వులను జారీ చేసింది. వాకలకు కూడా ధరలు ప్రకటించబడినై. ఈ నిర్దిష్ట ధరలకు మించి బియ్యాన్ని గాని లేక ధాన్యాన్ని గాని అమ్మటం నేరంగా పరిగణించ బడింది.

ఉప్పుడు బియ్యంగా చేసే మార్పిడి విశేషం: తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఆక్కుర్ల మంచి గాని, అన్ని రకాల ధాన్యం నుంచి గాని ఉప్పుడు బియ్యాన్ని, పార్— బాయిల్డ్ బియ్యాన్ని తయారు చేయకుండా నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. అలాగే తెలంగాణా జిల్లాలన్నిటిలో పాలమ్మాల రాష్ట్రానికి కూడా ఈ నిషేధపు ఉత్తర్వులు వర్తిస్తయ్. అవసరమైన పందర్భాల్లో పర్మిట్లు మంజూరు చేయబడుతయ్.

చట్టబద్ధ రేషనింగ్: కేంద్ర ప్రభుత్వ విధానానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 1—2—1966 నుంచి రేషనింగ్ విధానాన్ని ముందు హైదరాబాద్— సికింద్రాబాదు జంట నగరాల్లోనూ, విశాఖపట్టణం నగరంలోనూ, పరిసర గ్రామాల్లోనూ ప్రవేశ పెట్టింది. బియ్యము, గోధుమ

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. ఫాల్గున శు॥ విదియ 1966 సం. ఫిబ్రవరి 22 మంగళవారం మంగళి విదియ : రా. 9—8; పూ. భా : సా. 7—25 : వర్జ్యం: తె. 6—5 మొదలు.

1966 సం. ఫిబ్రవరి 28 బుధవారం బుధి తదియ : రా. 11—17; ఉ. భా. రా. 10—2; శే వర్జ్యం: 7—50 వరకు.

ఆంధ్రపత్రిక

ఉరాలేయవి యొరరించిన
పరుగు ఉపాధ్యాయము తన మనంబునకును దా
పోరుంతు నని పేయుకునికి
కళాయణము పరమ ధర్మప్రతములెల్లన్.
(మహాభారతము

శ్రీ విశ్వావసునామ సం. ఫాల్గున శుక్ల విదియ మంగళవారం

సుబ్రహ్మణ్యం విశ్వాసం

—:o:—

ఇంతకు పూర్వం 70 సంవత్సరాలు ఈ నడుమ ఎదుర్కొనంతటి ఆహార క్లిష్ట స్థితిని భారత దేశం ఇప్పుడు ఎదుర్కొంటున్నది. ఇందుకు ఒకరిని నూటు అనడం పని కాదు. కాని ఇన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం గనుక వ్యవసాయ రంగాన్ని, ముఖ్యంగా ఆహారపు పంటకు సంబంధించిన కార్యక్రమాన్ని అశ్రద్ధ చెయ్యక పోయి వట్టయితే ఈ క్లిష్ట స్థితి ఇంత తీవ్రంగా ఉండేది కాదు.

అయితే ఇప్పుడు దేశంలో నెలకొనిన పరిస్థితికి, ఈ అశ్రద్ధకు అట్టే సంబంధం లేదు. పంటలు బాగా పండించే రాష్ట్రాలలో అతివృష్టి దెబ్బవల్ల అవసరానికి కొరతగా ఉన్న ఆహార ధాన్యాలు మరీ కొరత అయినాయి. ఈ అనావృష్టి మన ఒక్క దేశాన్నే బాధించ లేదు. ఆఫ్రికా రాజ్యాలలో, రష్యాలో, చైనాలో కొన్ని భాగాలలో కూడా ఈ అనావృష్టి ఏర్పడింది. దీనిని అవడం మానవ శక్తికి సంబంధించిన విషయం కాదు. విచిత్రం ఏమంటే అనావృష్టి వలన పర్జన్య ధారా ప్రాంతాలే గాక, నీటి వనర్లు పుష్కలంగా వున్న ప్రాంతాలు కూడా దెబ్బతింటాయి తరిలో వానపడని ఎడంలో ఎన్ని నీటి వనర్లు ఉండి నీళ్ళ లాభం లేదు. ఆ కారణంచేత నేమంరాష్ట్రంలో డెల్టా ప్రాంతాలలో కూడా అనావృష్టి మూలంగా పంటలు దెబ్బతిన్నాయి.

కాని ఈ అనావృష్టి మన దేశంలో గోధుమలు పండే ప్రాంతంలో అంతగా లేదు ఆ ప్రాంతాలలో పంట తక్కువ పండటానికి కారణం అందువల్ల అనూహ్యం అవుతున్నది. పూర్వం శ్రీ శాస్త్రి ఉన్నప్పుడు ఒక్క మాట అన్నారు. పంజాబ్ మొదలైన రాష్ట్రాలలో డబ్బు పంటల సాగు అధికం అయినా యిందనీ కొన్ని అటువంటి ఘనములను ఆహారపు పంటల క్రిందకు మళ్ళించవలసి ఉన్నదని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకొని పరిశీలన చేయవలసి ఉన్నది.

ఏమైనా దేశంలో ఈ గడ్డు స్థితి ఏర్పడినందువల్ల మనం అసలు లోపం ఏమిటో తెలుసుకోగలం. ఆహార ధాన్యాల ఉత్పత్తి విషయంలో ఎంతో మాత్రం అశ్రద్ధ చేయటం తగదని, సాధ్యమైనంత త్వరలో స్వయం సమృద్ధిని సాధించాలని ప్రభుత్వం వారిలో గట్టి పట్టుదల ఏర్పడింది. నిజం ఆలోచిస్తే ఆహారోత్పత్తి పుష్కలంగా జరగని ఆర్థిక సంబంధమైన అభివృద్ధి పిండి లేని రొట్టెవతుగా ఉంటుంది. అందుకే ఇప్పుడైనా మనకు ఈ శ్రద్ధ కలగడం ముదావహం.

ఇప్పుడు మనకు వాటిల్లిన ఈ ఆహార సంబంధమైన కష్టం తాత్కాలికమైంది. దీని నిని ధైర్యంతో గట్టెక్కగలమన్న విశ్వాసం ప్రభుత్వానికేగాక ప్రజలకుకూడా ఉంది ఈసందర్భంలో మిత్ర దేశాలుకూడా మనకిచ్చిన అన్ని విధాలుగా ఆదుకొంటున్నాయి. ఆహార ధాన్యాలేగాక పాలపొడి, ఎరువులు, క్రిమి సంహారకాలు మొదలైన వస్తువులను మనకు సహాయం చేస్తున్నాయి. ఇందుమూలంగా మనకు అసలు మిత్రులెవరో విదితం అయింది.

ఆపద వచ్చినప్పుడు ధైర్యాన్ని చెడటం, ఆ ఆపదను స్వార్థానికి వినియోగించుకోవాలన్న ప్రయత్నాలకు దిగటం ఉచితమైన విషయం కాదు. దేశంలో ఇటు కేరళలో, అటు పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న సంఘటనలను బట్టిచూస్తే, ఈ జనం పరిస్థితి గుర్తించి వ్యవహరిస్తున్నదా? లేక బాహ్య ప్రోద్బలంతో చెలరేగుతున్నదా? అని పిస్తుంది. ప్రభుత్వం ఈ రకమైన అరాచకాన్ని సహించకూడదు. తరుగు రాష్ట్రాలను ఆదుకుంటూనే ఈ అరాచక ఉద్యమాలను శిక్షించవలసి ఉంది అంతే గాక తరుగు రాష్ట్రాలలో కూడా అహారపు పంటలు అధికం అయ్యేట్లు చూడవలసి ఉంది.

పరిస్థితి విషమంగా ఉన్నదని ప్రభుత్వం ధైర్యాన్ని చెడకోవటం ఈ సందర్భంలో గమనించవలసిన విషయం. ముఖ్యంగా కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం దేశం ఎదుర్కొంటున్న ఈ గడ్డు స్థితిని తిట్టుకోగలమని, ఈ క్లిష్ట స్థితి నుంచి దేశాన్ని గట్టెక్కించగలమనిగట్టి విశ్వాసంతో ఆత్మ విశ్వాసంతో సమర్థంగాపని చేస్తున్న మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యమే ఆయన దాక్షిణ్యం వలనే దేశానికి ఆహార విషయకంగా ఒక విధానం అంటూ ఏర్పడింది ఇతర దేశాలు కూడా శ్రీ సుబ్రహ్మణ్యం సామర్థ్యాన్ని గ్రహించి అయన చేతుల్లో వ్యవసాయ రంగం అభివృద్ధిలోకి రాగలదన్న విశ్వాసాన్ని ప్రకటిస్తున్నాయి కొందరు శ్రీ సుబ్రహ్మణ్యం విధానాలను విమర్శిస్తున్నారంటే అందుకు కారణాలు వేరే ఉన్నాయి. ఈ విమర్శలకు శ్రీ సుబ్రహ్మణ్యం జంకకపోవటం పెద్ద విశేషం దేశం ఎదుర్కొంటున్న ఈ క్లిష్ట స్థితిలో విజేత సహాయమేగాక, ఆహార ధాన్యాల అధికోత్పత్తి కూడా అవసరం ఇప్పుడు ఈ రెండు మార్గాల ద్వారా శ్రీ సుబ్రహ్మణ్యం ఈ దుర్భిక్షాన్ని ఎదుర్కొనడానికి పూనిక వహిస్తున్నారు. ఈ రెండు కార్యాలను సాధించడానికి అనువైన పరిస్థితులను అయన దేశంలో చాలా వరకు కల్పించారు. ఇది ఇప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యం హయాంలో వ్యవసాయ రంగంలో జరిగిన పెద్ద మార్పు.

సింహావలోకనం:

ప్రధాని పదవిలోని ఇబ్బందులు: శ్రీమతి గాంధీవిధులు

భారత దేశంలో ప్రధానమంత్రి పదవిని నిర్వహించటం అతికష్టంతో కూడినపని. ప్రపంచంలో నిర్వహణలో ఇంతటి కష్టమైన పదవులు ఐదారుకంటే ఎక్కువగా వుండవు.

మన దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలు బ్రహ్మాండమైనవి. వాటిని తలుచుకుంటేనే హడలు పుడుతుంది. ఈ సమస్యలు సంక్లిష్టమైనవి. దానితోడు భారత రాజకీయ వ్యవస్థలోనివారు దేశ సమస్యల విషయంలోనైనా అప్రమత్తతమరచిపోతూ వుంటారు. ఈ కారణంవల్ల భారతీయ పరిపాలించే కార్యభారాన్ని నిర్వహించటం కత్తి మీది సామువంటి పని.

ఇటీవలి సంవత్సరాలలో మన దేశంలో ప్రధానమంత్రి పదవికి రెండుసార్లు భారీ పోటీ ఏర్పడింది. ఈ రెండుసార్లు అనేకులు ఈ ముళ్ళ కిరీటాన్ని పెట్టుకోవాలని ఉబలాట పడ్డారు. ప్రధానమంత్రి పదవి ఎంత క్లిష్టమైనదో ఎరిగిన పెద్దలు దీనినుచూసి ఆశ్చర్యపోయారు. ఈ గడ్డు రోజుల్లో ప్రధానమంత్రి పదవికి ఎవరు వచ్చినా వారిని ప్రజలు అత్యంత సామభూతితో అర్థం చేసుకుని వారికి చేయూత యివ్వదగును. ఈ విషయాన్ని ప్రత్యేకించి చెప్పుకో వక్కర్లేదు.

శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానమంత్రి పదవిని అలంకరించి మూడు వారాలు గడిచాయి. ఈ మూడు వారాల్లో ఆమెకుమొత్తం దేశ దేశ ప్రజలందరి సానుభూతి సహకారాలు పుష్కలంగా లభించాయి. ప్రజలకు ఆమెపట్ల విశ్వాసమైన నమ్మకం ఉన్నది. మేధావులు, రాజకీయవేత్తలలో కొందరు కొత్త ప్రధాని తన సామర్థ్యాన్ని ఎప్పుడు చూపెడతారా అని కనిపెట్టి చూస్తూ ఉన్నారు. అయినప్పటికీ అందరికీ ఆమెయందు నమ్మకం ఉండనే ఉన్నది. ప్రభుత్వానికి నాయకత్వం చేపట్టిన దాదిగా శ్రీమతి ఇందిరాగాంధి ఏవిధంగా నడుచుకుంటున్నారో పరిశీలిస్తే రెండు ప్రధానమైన లక్షణాలు కనబడతాయి. ప్రధానమంత్రి పదవికి రాగానే ఆమె తన హక్కాన్ని తెలుసుకొని, దృఢంగా నిర్ణయం తీసుకోవటం, మాట నుప్పటం జరుగుతుందా అన్నట్లుగా ఆ మాటవెంట ప్రయాణంచేసే లక్షణాన్ని ప్రదర్శించారు. ఆమెలోని మరో లక్షణం కూడా బైటపడింది. ఆలోచించగల శక్తి, అవసరం వచ్చినప్పుడు గట్టి నిర్ణయంతో వ్యవహరించగల శక్తి ఆమెకు ఉన్నాయి. ఆమె ఈవిధంగా నడుచుకోవటానికి ప్రజలకు ఆమె యందున్న నమ్మకమే కారణం కావచ్చును.

మంత్రివర్గ సమావేశాలకు అధ్యక్షత వహించినప్పుడు ఆమె ఆ సమావేశాలను అత్యంత నైపుణ్యంతో నిర్వహిస్తున్నారని తెలిసినవారు అంటున్నారు. పరిస్థితిని ఆమె అదుపులో పెట్టగలరు. సహచరులు యిచ్చే సంహాలకు లొంగిపోకుండా వారి బలహీనతను ఆమె సరాసరిగా పోల్చుతో వింటారు. ఎటువంటి అధిక్యతను ప్రదర్శించకుండా ఆమె చల్లని ఖచ్చితమైన మార్గంలోకి వచ్చిస్తారు. ఖచ్చితమైన పద్ధతిని నిర్ణయాలు

శ్రీ ఇంద్రమల్ హోత్రా

అవసరమైన సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు ఆమె పట్టుకు తీసుకుని వెళ్ళారు. ఆ సమస్యలకు సంబంధించిన యావద్విషయాలను శ్రద్ధగా అలకించి తన నిర్ణయాన్ని తెల్పటానికి ఆమె సిద్ధంగా ఉంటారు. ఇందులో ఆమె లేని పోని గొడవ చేయటంకాని ఆమె నిర్ణయం అప్పటికప్పుడు ఉండటంకాని సంభవించదు.

పార్లమెంటు సమావేశాలు ఇటీవలే ప్రారంభమైనాయి. ఈ సమావేశాల్లో కొత్త ప్రధాని వివరంగా చెప్పుకుని వస్తారో ఇప్పుడే చెప్పలేం. కాని ఆమెలోపున్న రెండు లక్షణాలు—జాగరూకత, అత్మవిశ్వాసం—లున్నంతవరకు ఆమె పార్లమెంటు సమావేశాల్లో నెగ్గి వస్తాయి. ఇంతవరకు ఈ సమావేశాల్లో ఆమె పెద్దగా బోర్యం కల్గించుకోలేదు. అదేవిధంగా ఆమెను ఎవరూ కోలేదు. కాని క్లిష్టమైన సమస్యలపై ప్రశ్నలు వచ్చిన పలు సందర్భాలు ఆమె అమాయకంగా సమాధానాలు యిచ్చారు. దేశాలు సంబంధించిన చర్చ చాలా గందరగోళంగా జరిగింది. అయినప్పటికీ ఆమె నిర్గ్రహం కోల్పోవలేదు. సందర్భాన్ని పోనిచ్చి పార్టీవారు ఆమెను ఇరుకున పెట్టడానికి చేసిన ప్రయత్నాలకు ఆమె లొంగిపోలేదు. ఆమె లోపభూయిష్ఠులుకాదు. అయినా ఆమె ప్రధానమంత్రి పదవిని నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని ఆమెను ఇరుకులో పెట్టడానికి ఎన్. సి. పి. వారు ఒక ఉద్యమాన్ని చేపట్టారు. కాని వారు దీనిని కొంత దూరంవరకు మాత్రమే నడిపించగల్గారు. సాగినంతవరకుకైనా అది ఆశాజనకంగా, పిరికిగా సాగింది.

• • •

ఈ విషయాన్ని ఆమె అంతగా ఆమోదించినట్లుగా కనిపించుంటే శ్రీమతి ఇందిరాగాంధి ఎంత త్వరలో పిల్లకాదో అంత త్వరలో, లోపభూయిష్ఠులుకాని వెగ్గాని వెంటనే నిర్ణయించుకుని వుండేవారు. పిజానికి రాజ్యసభ సభ్యులు ప్రభుత్వానికి వారుసుల్యం పహించరాదనే సిద్ధాంతం ఏమీ మన రాజ్యాంగంలో లేదు. ప్రధాని పదవికి ప్రజాభీష్టాన్ని ప్రజాప్రతినిధుల సభకు ఎన్నిక కావాలనేది రాజకీయరంగంలోని పద్ధతిగా. రాజ్యసభ కొద్ది మంది పోటల్ని ఎన్నుకునే రాష్ట్ర ప్రతినిధులమంతి. అందువల్ల రాజ్యసభలో సభ్యత్వం ఉంటటంవల్ల ప్రధానికి లోపభూయిష్ఠత్వం ఉండటంలేదు ఉండటమే. ఈ విషయాన్ని అంటిపెట్టుకున్న ఎక్కువగా ఆమె పట్టిస్తారు.

కాని దురదృష్టవశాత్తు ఇటువంటి నిర్ణయం తీసుకోవటం ఆమె చేతిలోలేదు. అత్యవసర పరిస్థితి కారణంగా ఆంతరంగిక పరిస్థితి ఉన్నందువల్ల ఆమె పూర్తిగా నిరోధించారు. ఈ ఆంక్షను విధించినవారు ఎన్నికల కమిషనరు శ్రీ కె. వి. కె. సుందరం. దీనిని రద్దు చేయాలంటే అయిన బిల్లుకే అర్హత ఉన్నది. ఈ అంక్షను రద్దు చేయటం కనిపిస్తున్నంత సులభ విషయం కాదు.

1963 ప్రారంభంలో అత్యవసర పరిస్థితి ఉన్నంతకాలం ఉప ఎన్నికలను జరుపరాదని సుప్రీం కోర్టు మొదటగా తీర్పునిచ్చింది. అత్యవసర పరిస్థితి అధికారులు ప్రభుత్వం చెప్పినట్లు. ఇవి ప్రజలను స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అణచివేసే అధికారాలు. ఈ అధికారాలు ఎన్నికలు జరుగుతూ వుండటం వల్ల ఉపయోగించటం జరుగుతుంది. ఎన్నికలు జరుగుతూ వుండటం వల్ల ప్రజాభిప్రాయం ఎలా వుందో తెలుసుకోగలుగుతారు. ఎన్నికలు జరగకపోతే ప్రజాభిప్రాయం ఎలా వుందో తెలుసుకోలేర

ఉపఖండానికి చైనా వల్ల ముప్పేలేదట

హంఫ్రీతో చర్చలలో నిర్ణయం ఒప్పుకొన్నదనే వార్తలను ఖండిస్తూ భుట్టో ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 21 :

"కమ్యూనిస్టు చైనావల్ల ముప్పు ఉన్నట్లు" అంగీకరించడటం పైనే తమ సహాయం ఆధారపడి ఉంటుందన్న ధోరణిని వ్యక్తపరచినందుకు అమెరికాను పాకిస్తాన్ బాహాటంగా విమర్శించింది. భారత్ పాక్ ఉపఖండానికి అట్టి ప్రమాదమేదీ లేదని కూడా పాకిస్తాన్ ప్రకటించింది.

తమ విదేశాంగ విధానంపై ఎట్టికట్టడులు చైనా పాకిస్తాన్‌నిరాకరిస్తుందని పాకిస్తాన్ విదేశాంగమంత్రి జుల్ఫికర్ అలీ భుట్టో నిన్న ప్రకటించారు.

"కమ్యూనిస్టు చైనావల్ల ఏర్పడిన ప్రమాదాన్ని పాకిస్తాన్ పూర్తిగాగుర్తించినదని" తాను విశ్వసిస్తున్నట్లుగా అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ వ్యక్తపరచటం తనకు సంతోషం కలిగించిందని భుట్టో అన్నారు.

అమెరికా ఉపాధ్యక్షుడు కరాచీలో అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మొదలైన పాకిస్తాన్ నాయకులతో గతవారంలో చర్చలు జరిపారు. తదుపరి ఆయన ఢిల్లీకి వెళ్లి భారత ప్రభుత్వ నాయకులతో చర్చలు జరిపి ఆస్ట్రేలియాకు వెళ్లారు. కాన్‌బెర్రానుంచి వెలువడే ఒక ప్రకటనలో హంఫ్రీ పైన పేర్కొన్న అభిప్రాయాలను వ్యక్తపరచినట్లు అమెరికన్ పత్రికలు ప్రకటించాయి. ఆవార్తను అమెరికా రాయబార కార్యాలయం నిన్న ఇక్కడ జారీచేసింది.

భుట్టో ఇంకా ఇలా అన్నారు : "భారత పాకిస్తాన్ ఉపఖండానికి చైనా వల్ల ఎట్టి ముప్పులేదని పాకిస్తాన్ ఎల్లప్పుడూ విశ్వసిస్తున్నది. పాకిస్తాన్ వైఖరి అదే విధంగా కొనసాగుతుంది. 1962 లో భారత్, చైనా సరిహద్దు సంఘర్షణ జరిగినప్పటినుంచీ దానిని పురస్కరించుకొని అమెరికా భారత్‌కు ఆయుధ సహాయం చేయటం ప్రారంభించినప్పటి నుంచీ కూడా పాకిస్తాన్ ఆ వైఖరినే అవలంభిస్తూ వచ్చింది."

నాల్గవ ఆంధ్రప్రదేశ్ కిసాన్ మహాసభలు

శ్రీ వై. ఖి. కృష్ణారావు ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 21 : ఫిబ్రవరి 24, 25 తారీఖులలో తాడేపల్లి గూడెంలో జరుగబోయే నాల్గవ ఆంధ్రప్రదేశ్ రైతు సభ రాష్ట్ర కిసాన్ ఉద్యమంలో మలుపుగా నిలుస్తుందని, రాష్ట్ర ప్రజాపార్టీ, రిపబ్లికన్ పార్టీ, సోషలిస్టుపార్టీ, రిపబ్లికన్‌పార్టీ, ప్రతినిధులూ సోపూర్వక ప్రతినిధులుగా ఈ మహాసభలకు హాజరుకాగలరని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు యిక్కడ ఈ సాయంకాలం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, సర్వోదయ నాయకులు శ్రీ గడ్డం సన్యాసిరాజు ఈ మహాసభలో ప్రసంగిస్తారు.

"వృద్ధ కాంగ్రెసు నాయకులు శ్రీ భూపతి రాజు రామమూర్తిరాజు అధ్యక్షతన ఒక విస్తృతమైన అభ్యర్థనసంఘం ఏర్పడింది.

"తాడేపల్లిగూడెం స్టేషన్‌కు ఎదురుగా ప్రత్యేకంగా నిర్మింపబడిన 'రైతునగరం'లో జరిగే ఈ మహాసభకు అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షులు శ్రీ మనాలి కందస్వామి ప్రారంభోత్సవం చేస్తారు.

రాష్ట్రపతి ప్రసంగంపై లోక్‌సభలో చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : రాష్ట్రపతి ప్రసంగంపై లోకసభలో నేడు చర్చప్రారంభమైనది.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శివాజీదేశముకు చర్చను ప్రారంభించారు. చైనాసంబంధ అత్యవసర ప్రమాదం ఎదురైనందువల్ల గణనీయమైన రీతిలో అత్యవసర దుర్భిక్ష కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎన్. దండేకర్ ప్రభుత్వంపై నాలుగువిధాల దాడిచేశారు.

రాజకీయరంగంలో ప్రభుత్వ విధానం, రాజ్యాంగవిరుద్ధమైన చర్యలతోకూడుకొనివున్నదని ఆయన చెప్పారు. కేరళలో గవర్నర్ పాలన, రక్షణనిబంధనల కొనసాగింపు మొదలైనవాటిని ఆయన ఇందుకు ఉదాహరణలుగా పేర్కొన్నారు.

ఆర్థికరంగంలో ప్రభుత్వం "దివాళాకోరు తనం"తో వున్నదని ఆయన విమర్శించారు. అహారరంగంలో తప్పువిధానాలను చేబట్టి ప్రభుత్వం పూటలో దిగబడినదని, విదేశాంగవిధానం భారత్‌కు మిత్రులు లేకుండా చేసినదని ఆయన అన్నారు.

సార్వత్రిక ఎన్నికలు జరగిదానికి ఆరు నెలల ముందుగా అన్నిరాష్ట్రాలలోనూ అవిశ్వాస ప్రభుత్వాలను ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు.

బందిపోటు దొంగలచే 16 మంది కాల్చివేత

ఆగ్రా, ఫిబ్రవరి 21 : ఎటావాజిల్లాలోని ఆయాలం గ్రామంలో బందిపోటు దొంగలు నేటి పుట్టయం 16 మందిని కాల్చి చంపారని ఇక్కడకు వార్త అందింది.

గ్రామ ప్రధాన్ ఎదురు కాల్పులు జరుపగా ఇద్దరు బందిపోటు దొంగలు మరణించారు. మరొకడు గాయపడ్డాడు.

అమెరికా ఉపాధ్యక్షులు శ్రీ హంఫ్రీ ఈనెల 17 న భారత అర్థమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, విదేశాంగమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గార్లతో చర్చలు జరిపినప్పటి చిత్రం.

వ్యవసాయ విశ్వవిద్యాలయభవనాలు

పునాదుల త్రవ్వకానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 21 : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ కొత్త భవనాల నిర్మాణంలో పునాదుల త్రవ్వకానికి వైస్ ఛాన్సలర్ శ్రీ ఒ. పుల్లారెడ్డి మొన్న ప్రారంభోత్సవం జరిపారు.

విశ్వవిద్యాలయాన్ని 1200 ఎకరాల స్థలంలో నిర్మిస్తారు. సీనియర్, జూనియర్ అధికారులకు వసతి గృహాలు, ఉద్యాన వనాలు, మ్యూజియం, ఆడిటోరియం ఈ ఆవరణలో ఉంటాయి.

హంఫ్రీతో చర్చలు : పార్లమెంటులో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : గతవారం అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ హంఫ్రీతో తాము జరిపిన చర్చల గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రేపు పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తారు.

శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ హంఫ్రీతో జరిపిన చర్చలలో వియత్నాం సమస్య, భారత ఆహారపరిస్థితి, ప్రధాని అమెరికా పర్యటన మొదలయిన అంశాలు ప్రస్తావనకొచ్చాయి.

స్వతంత్ర ప్రతిపత్తితో టెలివిజన్ సంస్థ ఏర్పాటు

చాందాసంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : ఏడు సంవత్సరాలలో దేశంలో టెలివిజన్ కార్యక్రమాలను విస్తరింపజేసేందుకు స్వతంత్ర ప్రతిపత్తిగల వ్యవస్థను ఏర్పాటు చేయాలని రేడియో సహకారాల విషయమై నియమించిన చాందా సంఘం సిఫార్సు చేసింది.

ఆకాశవాణికి సంబంధం లేకుండా ఏర్పాటు చేయటమే యీ సంస్థ టెలివిజన్ అభివృద్ధికి ఎంతో తోడ్పడగలదు అని నేడు పార్లమెంటుకు సమర్పింపబడిన నివేదికలో చాందా సంఘం పేర్కొన్నది.

ప్రభుత్వ ఆజమాయిషీలేని స్వతంత్ర సంస్థ వుండటంవలన యిది ప్రభుత్వపు ఏజెంటు అనేభావం ప్రజలలో తొలగిపోతుంది. అందువలన దీనిపై ప్రజలలో విశ్వాసం కుదురుతుంది అని ఆ నివేదికలో పేర్కొన్నారు.

పదిమంది సభ్యులుగల యీ సంఘాన్ని 1964 డిసెంబరులో ఏర్పాటు చేశారు. ఇంతవరకు పార్లమెంటుకు యీ సంఘం మూడు నివేదికలు సమర్పించింది. ఆకాశవాణి వ్యవహారాలపై నాల్గవ నివేదికను పైనెలో యీ సంఘం సమర్పించగలదు.

"పూర్తిగా నిరాశాజనకం" : బడ్జెట్‌పై ప్రతిపక్షాల వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

యించడంతప్ప ఉక్కు కర్మాగారం విషయంలో ఆర్థికమంత్రి అనవసరమలుపు ఆశలను కల్పిస్తున్నారని అనుకోలేని వస్తోంది. క్షామ నివారణకు తగు చర్యలు తీసుకోడంలేదు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు శాసన సభలో స్వతంత్ర పక్ష ఉపనాయకుడు) ఇలా చెప్పారు.

ఆర్థికమంత్రి ప్రసంగం స్తబ్దంగా, నిరాశాజనకంగావున్నది. సామాన్యజనముయొక్కకష్టాల నివారణకుగృహీకరమైనట్టి పరిష్కారాలేమీ సూచించలేదు. దుబారాఖర్చులవల్ల ప్రభుత్వం దివాలాకోరు స్థితికి వస్తోంది. పాత బుణాలు తీర్చడానికి కొత్త బుణాలు చేయడం నివారకరం.

(ప్రభుత్వోద్యోగుల సహేతుకమైన కోర్కెలను తీర్చడానికి ప్రభుత్వం న్యాయముగా వర్తించడం లేదు. రైతులనుంచి లెవీ తీసివేయడం సంతోషించదగిందే అయితే చట్టబద్ధమయిన రేషనింగు ఎత్తివేయక పోవడం నిరాకరకరం. పోషంపాడు ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో తగు కేటాయింపు చేయకపోవడం ఆశాభంగాన్ని కలుగ జేస్తోంది."

శ్రీ టి. కె. ఆర్. శర్మా [ఎస్. ఎస్. పి.] ఇలా చెప్పారు. "ఆర్థిక మంత్రి ప్రసంగం అధ్వాన్నంగావుంది. ఒక్క స్పష్టమయిన విధానము లేదు. ప్రభుత్వ ప్రతినిధులతో ప్రభుత్వోద్యోగుల ప్రతినిధులు జరిపిన సంభాషణలు విఫలమైనాయన్న వార్త యివాళే వినవచ్చింది.

వ్యవసాయ కూలీల పరిస్థితి మెరుగుకావడానికి, ఉత్పత్తి పెంచాలనే రోజుల్లో తగు సూచనలు కనపించకపోవడం శోచనీయం. వృత్తి అవకాశాలు పెంచామని మంత్రిగారు చెప్పే సంగతులు లంకెలలోనే కనిపిస్తున్నాయిగాని అచరణలో కనిపించవు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండిపెండెంట్) లు లా అన్నారు: మంత్రిగారి ప్రసంగం బాగా వుంది. ఆశయాలు బాగానే వున్నాయి. సంశయాలు అడుగంతంగా వున్నాయి. పరిష్కారం మటుకు శూన్యం. తాస్కెంట్ వాతావరణం పరిణమించింది. అత్యవసర పరిస్థితి పోయింది. డిటెన్యూలను వదలడంలేదు. ప్రజాస్వామ్యాన్ని ఆణచివేశారు. ఆహారపరిస్థితి దీనావస్థలో వుంది. ధరలు ఆకాశాన్నంటి దిగివడంలేదు. ప్రభుత్వోద్యోగుల జీతాల సంగతి తృప్తికరంగా పరిష్కారం కాలేదు.

తెలుగును అధికార భాషగా చేయడగు తగిన గట్టి చర్యలేవీ తీసుకోలేదు. ఒక విప్లవ చిత్రంతో శాసనసభ జీవితం పరిసమాప్తం అవుతోంది.

శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ [కాంగ్రెస్] ఇలా చెప్పారు:

భారీపరిశ్రమలప్రాజెక్టులకు, విద్యుచ్ఛక్తి పథకాలకు మంచి కేటాయింపులు చేసి ఆర్థిక మంత్రి సంతోషాన్ని కలిగించారు. అయితేకొన్ని ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులు నివారణకు చిన్న పరిశ్రమల అభివృద్ధికి, చేనేతకు ప్రభుత్వం ఏమిచేస్తోందో మంత్రిగారు మవునంగా వున్నారు. ఈ విషయం చాలా ఆశాభంగంగా వుంది.

పోషంపాడు ప్రాజెక్టుకు తగిన కేటాయింపు చేయలేదు.

తెలంగాణాకు న్యాయం చేశామేమో విషయంపై మంత్రిగారు ఆత్మశోధన చేసుకోవాలి.

శ్రీ జి. విశ్వనాథరెడ్డి (కాంగ్రెసు) యిలా అన్నారు : ఎన్. జి. వోల విషయమై మంత్రి తృప్తికరంగా చెప్పలేదు. మొత్తంమీద ప్రభుత్వం ప్రజలకు చేస్తున్నమేళ్లు ప్రశంసనీయమైనవే.

శ్రీ యం. రంగోపాలరెడ్డి (నేషనల్ డెమొక్రాట్) ఇలా చెప్పారు:

బడ్జెట్ ప్రసంగం పుచ్చు సమస్యల్ని తప్పించుకున్నట్లు, ఆకాశంలో విహరించినట్లు కనిపిస్తోంది. వివిధ శాఖలకు చేసిన కేటాయింపులు, దేశంలోవున్న ఆహార కొరతను దృష్టిలో పెట్టుకుని చేసినట్లు లేవు. పోషంపాడు ప్రాజెక్టుకు ఒక కోటి 20 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించడం దురదృష్టకరం. పన్నే ఎగ్గికంద్రష్టిలో కొత్తపన్నులు వేయడానికి సాహసించలేదు. అధికాభివృద్ధికి అవరోధంగావున్న అధికపన్నులను రద్దుచేయక పోవడం దురదృష్టకరం."

శాసన మండలి ప్రతిపక్ష ఉపనాయకుడు మకుం వ్యాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : రాష్ట్ర శాసనమండలికి రెవిన్యూమంత్రి నేడు సమర్పించిన 1966—67 సంవత్సర బడ్జెట్‌పట్ల ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ మక్దుం మొహియుద్దీన్ తమ "నిరాశ"ను వ్యక్తపరిచారు.

ప్రస్తుతపు బడ్జెట్, మూతపడిన ఆర్థిక వ్యవస్థను, ఆర్థిక సమానత్వాన్ని సాధిస్తుందనే అభిప్రాయం సరిఅయినది కాదని ఆయన అన్నారు.

"అది ఆర్థిక అసమానతలను అధికం చేస్తుంది. ఈ బడ్జెట్ ఆర్థిక పరిస్థితుల మెరుగుదలకు తోడ్పడటానికి అనుగుణమైనది కాదు." భూసంస్కరణలను గురించి, పన్నుల భారం తగ్గింపు గురించి దానిలో ప్రస్తావన లేకపోవటం శోచనీయమని ఆయన అన్నారు. ఉద్యోగుల కరవుభత్యం పెంపుదలకు ప్రభుత్వం అంగీకరిస్తున్నదన్న హామీ లేదనీ, "ప్రజలకు సంఘటితపర్చాలకు ఇది సవాలు" అనీ ఆయన అన్నారు.

శ్రీ వి. పి. రాఘవాచారి (నేషనల్ డెమొక్రాట్) యిలా వ్యాఖ్యానించారు:— ఉద్యోగులను తెగించి వ్యవహరించినట్టి తికి గురిచేయటం రాష్ట్రపంచటికీ శ్రేయస్కరంకాదు. కొత్త బడ్జెట్‌లో పోషంపాడుప్రాజెక్టుకు నామమాత్రంగా 1 కోటి 20 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించినందువల్ల ఈ ప్రాజెక్టును రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదనే తెలంగాణా ప్రజల సంశయం రూఢి అయినది. అన్నిటికన్నా విద్య మరిచిన్నమాపుకు లోనైనది".

శ్రీ ఎర్రం సత్యనారాయణ (కాంగ్రెస్, రాజధానీనగరం అభివృద్ధికి సరిపడినంతగా కేటాయింపబడుటకు విచారం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ అభ్యుదయకరమైనదని అయన అన్నారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి యిలా వ్యాఖ్యానించారు:— ఉద్యోగులకు పరోక్షం గురించిన ప్రకటన నిరాశాజనకంగా ఉన్నది. నిత్యావసర వస్తువులలో కొన్నింటి ధరలు తగ్గాయనటం నిజంకాదు. అనావృష్టిపరిస్థితులు, ఆహార కొరత, రైల్వేమండలం ఏర్పాటులో జాప్యం, ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పటంలో ఆలస్యం వంటి లక్షణసమస్యలను ఈ బడ్జెట్ ఏమాత్రం పట్టించుకోలేదు.

"ప్రస్తుత పరిస్థితులపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యధోరణి, రాష్ట్రంపట్ల నిర్దాక్షిణ్యతాగాయపుష్ప కేంద్రంపట్ల రాజీధోరణి ఇది వ్యక్తం చేస్తుంది.

నాగభూమిలో శాంతి స్థాపనకు ప్రయత్నం

ఏప్రిల్ లో జరిగే చర్చలలో పురోగతి సాధించవచ్చునని ప్రధాని ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 :

అజ్ఞాత నాగ నాయకులతో ఏప్రిల్ లో తాము జరిపే రెండవ దఫా చర్చలలో నాగభూమిలో శాంతిసాధనలో నిజమైన పురోగతి సాధించబడవచ్చునే ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు వ్యక్తంచేశారు.

అజ్ఞాత నాగనాయకులతో రెండురోజుల క్రితం ఢిల్లీలో తాము జరిపిన చర్చలపై ప్రధాని నేడు పార్లమెంటు ఉభయ సభలలోనూ ఒక ప్రకటన చేశారు.

అజ్ఞాత నాగనాయకులతో తమ చర్చలు సౌహార్దవాతావరణాన్ని కలుగజేసే దృష్టితోనే కొనసాగాయనీ, యిప్పటికీ జరుగుతున్న 'నిష్కృష్టసంఘటనల' నివారణకే యీ చర్చలు ప్రాముఖ్యం యిచ్చాయనీ ఆ ప్రకటనలో ప్రధాని పేర్కొన్నారు.

తాము జరిపిన చర్చలవలన యిరువర్గాలలోనగల అనుమానం, అపనమ్మకం కొంత తొలగిపోయిందనే ఆశాభావాన్ని శ్రీమతి గాంధి వ్యక్తం చేశారు.

నాగభూమి భారత్‌లో ఒక భాగమనే కేంద్ర ప్రభుత్వ విధానాన్ని తమ లిఖిత పూర్వకంగా తెలియజేశారు.

తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే అజ్ఞాత నాగనాయకుల వాంఛ మార్చాలంటే కొంత వోర్పు, నేర్పు అవసరమని ప్రధాని తమ ప్రకటనలో అన్నారు.

ఇటీవలి సమావేశానంతరంకూడ తమకు స్వాతంత్ర్యం కావాలని కోరుతూ, అజ్ఞాత నాగబృందంలోని సభ్యుడు శ్రీ ఇషాకూస్వూ చేసిన ప్రకటన విషయమై యిరుసభలలోని సభ్యులు పదే పదే ప్రస్తావించారు.

ఈ కోరికను అనేక సందర్భాలపుడు వారు కోరుతూనే వున్నారనీ, అయితే మొన్నటి సమావేశంలో వారు యీ విషయాన్ని తమతో సరాసరి ప్రస్తావించలేదనీ శ్రీమతి గాంధి అన్నారు.

అజ్ఞాత నాగఖైదీలను విడుదల చేయాలని ఆ బృందంవారు కోరారనీ, యీ విషయం పరిశీలింపబడుతుందనీ శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

———:o:———

ఆహారమండలాల పద్ధతి రద్దుచేయాలి

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : ఆహారమండలాల పద్ధతిని రద్దుచేయాలని నేడు జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశంలో కొంతమంది సభ్యులు తిరిగి కోరారు.

అరగంటసేపు జరిగిన నేటి సమావేశానికి ప్రధాని శ్రీమతి గాంధి అధ్యక్షత వహించారు.

ఆహారమంత్రిమండి నివేదిక అందిన తరువాత తిరిగి చర్చ జరపాలని నిశ్చయించారు.

సంతోష్‌ట్రోఫీ ఫైనల్‌పోటీ డ్రా

త్రివేండ్రం, ఫిబ్రవరి 21 : నేడు ఇక్కడ ఆంధ్రప్రదేశ్, బెంగాల్ జట్టులకు జరిగిన సంతోష్ ట్రాఫీ ఫుట్‌బాల్ ఫైనల్‌పోటీ డ్రా అయింది. స్కోరు : 1—1.

పశ్చిమబెంగాల్ శాసనసభలో గందరగోళం

కలకత్తా, ఫిబ్రవరి 21 : పశ్చిమబెంగాల్ శాసనసభలో ఇదివరకెన్నడూ సంభవించని విధంగా నేడు సభ్యుల పద్య కుమ్ములాట జరిగింది. అలాంటి గందరగోళ పరిస్థితిలోనే 66—67 బడ్జెట్‌ను ప్రవేశపెట్టవలసి వచ్చింది. సమావేశం ప్రారంభమైన ఏడు నిముషాలకే సభాపతి సమావేశాన్ని వాయిదా వేశారు.

కొంతమంది శాసనసభ్యులు జైళ్ళలో వున్నప్పుడు వారి పరోక్షంలో కొత్తబడ్జెట్‌ను ప్రవేశపెట్టరాదని పలువురు ప్రతిపక్షసభ్యులు కేకలు వేశారు.

ఆర్థికమంత్రి తన ప్రసంగం పాఠాన్ని చదవబోతుండగా సమావేశాన్ని కొనసాగనీయబోమని ప్రతిపక్ష సభ్యులు తిరిగి లేచారు.

ఈ దశలో ప్రతిపక్షానికి చెందిన ఒక సభ్యుడు లేచివెళ్ళి ఆర్థికమంత్రి దగ్గరవున్న ప్రసంగం పాఠం ప్రతిని లాగుకొన్నారు.

శాసనమండలిలో కూడా ఇలాంటి గందరగోళమే సంభవించింది. ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు సభాధ్యక్షుని బల్లమీది పత్రాన్ని తీసుకొనిరాగా, ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు వారిని అటకాయించి దానిని స్వాధీనం చేసుకొన్నారు.

———:o:———

పశ్చిమ బెంగాల్‌లో 105 మంది అరెస్టు

కలకత్తా, ఫిబ్రవరి 21 : అహారధాన్యాలు, కిరసనాయిలు మొదలైనవాటి విషయంలో జరుగుతున్న ఆందోళన సందర్భంగా పశ్చిమ బెంగాల్ పోలీసులు నేడు రాష్ట్రవ్యాప్తంగా 105 మందిని రక్షణనిబంధనలక్రింద అరెస్టు చేశారు.

శాసనసభ్యులు శ్రీయుతులు గోపాల్ బి. జెనర్జీ, దేవశరణ్‌ఘోష్ ప్రభృతులు ఈ అరెస్టయినవారిలో వున్నారు.

గతవారంలో పోలీసు కాల్పులు జరిగిన 24 పరగణాల జిల్లాలో ఇంతవరకు 783 మందిని అరెస్టు చేశారు.

———:o:———

కిరోసిన్ సరఫరాలో రాష్ట్రాలకు కోటాలు

కేంద్రం నిర్ణయం : అలగేశన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : కిరసనాయిలు సరఫరాలో ప్రతి రాష్ట్రానికి కోటాను నిర్ణయించాలనీ, దానిలో ప్రతి నూనె సంస్థ ఎంత వాటా నూనె సరఫరా చేయాలో నిర్దిష్టపరించాలని కేంద్రం నిశ్చయించింది.

రాష్ట్రాలకు కిరసనాయిలు తగినంతగా సరఫరా చేయాలనీ, సినిమాదుకాణాలకు సరఫరైన ఫిలిమ్ నూనె లభ్యం అయ్యేటట్లుచేయటానికీ నేడు లోకసభలో పెట్రోలియం, రసాయనాలమంత్రి శ్రీ అలగేశన్ లిఖిత పత్రం ప్రకటించారు.

1963లో జారీచేసిన కిరసనాయిలు ధరల పుత్తర్వులను కొన సవరణలు చేస్తున్నారు. దీనివలన ఆ ఉత్తర్వులలో పొందిపరిచిన కొన్ని అనుమానాలు తొలగిపోతాయి.

రాష్ట్రాలలో కిరసనాయిలు సరఫరా విషయమై చర్చలు జరిపేందుకు రాష్ట్ర సరఫరా మంత్రులను అహ్వానించాలనికూడా కేంద్రం నిశ్చయించిందని శ్రీ అలగేశన్ అన్నారు.

ఆహార విధానంపై రాజ్యసభలో విమర్శ

రాష్ట్రాలను ఒత్తిడిచేయడం సాధ్యం కాదని సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 :

కేంద్ర ప్రభుత్వ ఆహార విధానం నేడు రాజ్యసభలో సుదీర్ఘ నిముషాలపాటు తీవ్ర విమర్శకు గురిఅయింది. రాష్ట్ర ప్రభుత్వాల అంగీకారం అవసరమయ్యే విషయాలలో రాష్ట్రాలకు కేంద్రం సద్దుబెప్పగలదని మాత్రమే ఆహార శాఖా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నొక్కిచెప్పడంతో సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

దేశ వ్యాప్తంగా గుత్త సేకరణ విధానాన్ని ప్రవేశపెట్టడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని, ఆహార సంస్థ కట్టుదిట్టంగా వ్యవహరించడానికి కొన్ని రాష్ట్రాలు తెచ్చిన చిక్కులను ఆహార ధాన్యాలకై ఇతర దేశాలను శ్రీ సుబ్రహ్మణ్యం అర్థించడాన్ని సభ్యులు పలువురు తీవ్రంగా విమర్శించారు. ఈ సంఘటన శ్రద్ధోత్తరాల సమయంలో జరిగింది.

వచ్చే పదిళ్లలోను ఆహార ధాన్యాల విషయంలో దేశం స్వయం పోషకత్వాన్ని సాధించగలదనే తమ విశ్వాసమని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

"ఆహారానికి సంబంధించి దేశాన్ని అంతటినీ ఒకే యూనిట్‌గా పరిగణించేందుకు వీలుగా జాతీయ విధానం ఉండాలనే మేము కోరుతున్నాని, కాని ఇటీవలి చరిత్రలో ఎరుగని అనావృష్టి ఫలితంగా, ప్రతిరాష్ట్రం లోనూ తరుచు ఏర్పడిన క్లిష్ట సమయంలో పరిస్థితిని పరిష్కరించడం ఎట్లా అన్న విషయాన్ని ఆలోచించవలసిఉంది" అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

శ్రీ ఎస్. కె. వైతంపాయన్ ప్రశ్నకు సమాధానమిస్తూ దేశంలో 52 మిగులు జిల్లాలున్నాయనీ, అధికోత్పత్తికి ప్రత్యేక చర్యలు తీసికొనేందుకుగాను యిందుకు అవకాశాలుగల ప్రాంతాలను కనుగొనడంజరిగిందనీ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

కేంద్ర ఆహారసంస్థ పనిచేసే తీరును గురించి శ్రీ భూపేష్ గుప్తా, శ్రీ అర్జున్ అరోరా, శ్రీ గుప్తాల్ ప్రశ్నించారు. వీరికి శ్రీ సుబ్రహ్మణ్యం ఇలా జవాబు చెప్పారు: "ఈ సంస్థ మాటీ అధ్యక్షుడు శ్రీ టి. ఎ. పాయ్ తమ పదవికి రాజీనామా చేయలేదు. ఆయనను ఈ పదవిలో ఒక ఏడాది నియమించడం జరిగింది. ఆ పదవీకాలం పూర్తయింది. మిగులు జిల్లాలలో సేకరణకు రాష్ట్రాలు అంగీకరించలేదని శ్రీ పాయ్ అన్నారు. ముఖ్యమంత్రులతో సంప్రతించిన అనంతరం, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసికొనాలనీ, ప్రతిరాష్ట్రంలోని మిగులు జిల్లాల జిల్లాలకి వెళ్లరాదనీ నిర్ణయించడం జరిగింది. తమవద్దగల లెక్కలను బట్టి ప్రతిరాష్ట్రంలోనుండే నిల్వలను కేంద్రం మదింపు చేసింది. అమ్మకానికి వీలుగాఉండే మిగులును గురించి రాష్ట్రాలతో సంప్రతించి నిర్ణయించడం జరిగింది.

తమకు తాముగా గుత్తసేకరణ చేయడానికి గాని ఆహారసంస్థ అధికంగా సేకరించడానికి గాని, రాష్ట్రాలు అంగీకరించక పోవడాన్ని శ్రీ భూపేష్‌గుప్తా ప్రస్తావించి ఇలా ప్రశ్నించారు: "ఆహారధాన్యాన్ని గురించి అధ్యయనం శ్రీ జాన్సన్ సుబ్రహ్మణ్యం అప్పించగా, ఆహార సంస్థ సేకరణకు రాష్ట్రాలను ఎందువల్ల ఒప్పించలేకపోయారు?"

తమ రాష్ట్రంలోని మిగులును కేంద్ర నిధికి యివ్వవలసిన బాధ్యత మిగులు రాష్ట్రాలు కున్నదని శ్రీసుబ్రహ్మణ్యం జవాబు యిచ్చారు.

ఆర్థిక మంత్రితో ఉద్యోగుల చర్చలు

(1 వ పేజీ తరువాయి)

'స్విట్‌వర్క్ డే' జరపాలనే నిశ్చయించాము.

ముఖ్యమంత్రి ప్రకటన

"ప్రభుత్వ ఉద్యోగులకు మేము ఏదో కొంత చేయదలిచాము. మాకు సంబంధించిన అంతవరకు రాజీ సంభాషణలకు 'తలుపులు' వేయలేదు" అనిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈనేల 'ఆనంద నిలయం'లో జరిగిన మంత్రివర్గ సమావేశ అనంతరం పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆర్థికమంత్రి సంభాషణలు జరుపుతారని, ఎప్పటికప్పుడు పరిస్థితిని వారు తమకు తెలియపరుస్తున్నారని ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగుల సంభాషణలు విఫలమైనవా అని అడుగగా, ఈనేల ఉద్యోగుల ప్రతినిధులు అడిగిన దానినిబట్టి 6—50 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఖర్చు అగునులుంటుందని, రెండుకోట్లవరకు ఇస్తామని తాము ఇదివరకే చెప్పివున్నామని, ఈనేల మరీ అంత ఆకర్షణీయమైన ప్రతిపాదన కాదని (నాల్గుకోట్ల రూపాయలనుకు ప్రభుత్వం ఖర్చుపెట్టగలదనిటు సూచించారు) ముఖ్యమంత్రి చెప్పారు.

మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో కేంద్ర ఉద్యోగులకు అధిక ధరల భత్యం ఇచ్చినట్లు భద్రపరాదని అడుగగా మన రాష్ట్ర పరిస్థితినిబట్టి, పరిశీలించేయోచనేమీ పుట్టలేదని అయన అన్నారు.

———:o:———

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నిన్న సమావేశమై, అహార పరిస్థితి మెరుగు పరచాల్సిన ఆందోళనకు అరంభంగా మార్చి 18వ తేదీ, దేశం అంతటా అరవ జూత్రాదినంగా జరుపుటకు నిశ్చయించింది.

రూ. 49 లక్షల గడ్డపాలు

పనికిరాకుండాపోయినట్లు పబ్లిక్ అక్కౌంట్స్‌కమిటి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : బంగీలస్థితి సరిగ్గా తెలియపడంవల్ల అమెరికా నుంచి దిగుమతి చేసుకొన్న 48.44 లక్షల రూపాయల గడ్డపాలు ఎందుకూ పనికిరాకుండా పోయిన ఉదంతం తెలియవచ్చింది.

పబ్లికులక్కౌంట్స్‌కమిటీ నేడు లోకసభకు సమర్పించిన ఒక నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించి, బంగీలు కట్టిన విధానాన్ని తీవ్రంగా విమర్శించింది. వాషింగ్టన్‌లోని భారత్ సమాచార సంస్థ కృషిలోపమే ఇందుకు కారణమని స

ప్రాథమిక విద్యావ్యాప్తికి కేంద్ర ఆర్థిక సహాయం

విద్యామంత్రి శ్రీ బలరామరెడ్డి సూచన

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, ఫిబ్రవరి 21: 6—11 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలకు ఉచిత విద్యాభోధనను నమకూర్చడానికి కేవలం రాష్ట్రాల వ్యక్తిత్వమీదను, ఆర్థిక స్థోమత మీదను ఆధారపడి లాభం లేదని, కేంద్ర సహాయం కూడా అవసరమని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డిగారు నేడిచ్చిన ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ కాసిరెడ్డి వెంకటరెడ్డి గవర్నమెంట్ ఫుమెన్స్ కాలేజీ దినోత్సవ సభలో విద్యామంత్రి ప్రసంగిస్తూ పై అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి హేమలత గారు విద్యామంత్రికి స్వాగతం చెబుతూ వార్షిక నివేదికను చదివారు.

విద్యామంత్రి ప్రసంగంలో రాష్ట్ర ఆదాయంలో అయిదవ వంతు మొత్తం సుమారు 30 కోట్ల రూపాయలు విద్యా అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేయుచున్నదని స్కూలుకు వెళ్లే వయస్సు గల పిల్లలలో నూటికి 70 మందికి మాత్రమే విద్యా వసతులు కలవని అన్నారు. అందరు పిల్లలకు నూటికి నూరు పాళ్లు విద్యావసతులు సమకూర్చాలంటే కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అత్యవసరమని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతగా సొమ్ము ఖర్చు చేస్తున్నా విద్యాభివృద్ధిలో దాతల కృషికూడా అవసరమని, ముఖ్యంగా గ్రామాలలో పాఠశాలలకు భవనాలు, పరికరాలు లేని లోటు పెద్దగా కలదని, దానిని తొలగించడానికి ప్రయివేటు దాతల సహాయం అవసరమని, వారు కీలక పాత్రను ఈ విషయంలో నిర్వహించగలరని విద్యామంత్రి అన్నారు.

—o:o—

మండుల బ్లాక్ మార్కెట్

రాజమండ్రిలో ఒకరి అరెస్టు

రాజమండ్రి, ఫిబ్రవరి 21: మార్కెట్ యింజక్షన్సు యూరూపూర్వ వాలుగు బ్లాకు మార్కెటులో అమ్మిన నేరానికిగాను— రాజమండ్రిలోని ఒక మందుల వ్యాపారిని సి. బి. డి. క్రైం బ్రాంచికి చెందిన యిన్స్పెక్టరు శ్రీ బి. సాంబశివరావు డిప్యూటీ రూల్ 125 క్రింద అరెస్టు చేసి, నిన్నటి లోజున జ్యుడిషియల్ సబ్ మేజస్ట్రేటు వద్ద హాజరు పరచారు. నేరస్థుడ్ని జామీనుపై విడుదల చేశారు. (స్వ. వి.)

—o:o—

వ్యవసాయమార్కెట్లబిల్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 19: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి యివ్వాళ రాష్ట్ర శాసన సభలో ప్రాంతీయ సంఘంవారి నివేదికనుసరించి వ్యవసాయ ఉత్పత్తి, పశుసంపద మార్కెట్ల బిల్లును ద్వితీయ పఠనానికి ప్రతిపాదించారు.

నామినేషన్ల పద్ధతినే కొందరు అభ్యంతరం చెబుతున్నారని, ఆ విషయం వోటు తీసుకోవచ్చునని అన్నారు.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (కమ్యూనిస్టు) 36 ఏండ్ల క్రితం తెలంగాణాలో ఉండిన బిల్లును పాతసారాను కొత్త సీసాలో పోసినట్లు తెచ్చారని అన్నారు. మార్కెటు కమిటీల నియామకంలో నామినేషన్ పద్ధతి వల్ల సుబ్బారెడ్డిగారు శిష్యులే అందులో ఉంటారని చెప్పారు.

సభ 21మధ్యాహ్నం 12 గం. లకు వాయిదా పడింది.

—o:o—

శ్రీశైలంలో శిలాశిల్ప శిక్షణ కేంద్రం

మార్కాపురం, ఫిబ్రవరి 21: శ్రీశైల క్షేత్రంలో శిలాశిల్ప శిక్షణ కేంద్రం నెలకొల్పాలని, కళాకారులకు వ్యక్తిగతంగా నేమి, సంస్థలకు అయితేనేమి కళాపోషణకుగాను ఆర్థిక స్తోమత కలిగించాలని ఆంధ్రప్రదేశ్ శిలాశిల్పుల ద్వితీయ మహాసభవారు తీర్మానించారు.

సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావుగారు శిలాశిల్ప ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. శిల్ప కళాకారులకు విద్యార్థులకు శాలువలు బహూకరించారు పంచిపెట్టారు. (స్వ. వి.)

—o:o—

యర్రగుంటలో అగ్నిప్రమాదం

ఆర్లగడ్డ, ఫిబ్రవరి 20: కర్నూలుజిల్లా ఆర్లగడ్డ సమీపంలోని యర్రగుంట్ల గ్రామంలో గొల్లవారిగడ్డికుప్పకు ప్రమాద వశాత్తు నిప్పు అంటుకున్న కారణంగా, దానికి దగ్గరలో ఉన్న 55 కొట్టాలు, 15 గడ్డి వాములు తగలబడి పోయాయి. సంధ్యాల అగ్నిమాపక దళం వారు కొంత సేపటికి వచ్చారు. గాని ఇంజన్ సరిగా పని చేయక పోవటం మూలాన వారు మళ్లి వెళ్లిపోయారు. కర్నూలు అగ్నిమాపక దళం వారికి కబురు పంపగా వారు ఆ రాత్రికి వచ్చి మరునాటి సాయంత్రానికి నిప్పు ఆర్పివేశారు. ఈ ప్రమాదం మూలంగా 50 కుటుంబాల వారు నిరాశ్రయులై ధాన్యం, డబ్బు, గుడ్డలు మొదలగు విపరీత నష్టానికి గురైనట్టు తెలుస్తోంది.

—o:o—

పొన్నూరులో లారీలు ఢీ

పొన్నూరు, ఫిబ్రవరి 20: శుక్రవారం రాత్రి పొన్నూరు పోలీసుస్టేషన్‌కు సమీపాన, అటు నుంచి, ఇటు నుంచి వస్తున్న రెండు లారీలు ఒకదాని నొకటి ఢీ కొన్నవి. బండ్లు బాగా దెబ్బతిన్నవి. పొన్నూరు పోలీసులు వెంటనే ఈ లారీల డ్రయివర్ల మీద చార్జీలు దాఖలుచేసి, స్థానిక మెజిస్ట్రేటు ముందు హాజరు పరచారు. ప్రమాదకరంగా లారీ నడిపినందుకు, తదితర ఆరోపణలకు గాను వారికి ఒక్కొక్కరికి 65రూ.లుచొప్పున జుల్మానా విధించారు.

శ్రీ బి వి. సుబ్బారెడ్డి

హైదరాబాదు, ఫిబ్రవరి 21: సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు 22 వ తేదీన కారులో బయలుదేరి రాత్రికి తిరుపతి చేరతారు. 24 వ తేదీన తిరుపతినుంచి బయలుదేరి సాయంకాలానికి విజయవాడ వచ్చి అక్కడ బస చేస్తారు. రాత్రికికృష్ణా జిల్లా పెదముత్తేని వెళ్లివస్తారు. 25 వ తేదీన విజయవాడనుంచి బయలుదేరి హైదరాబాదు చేరతారు.

—o:o—

హైదరాబాదు, ఫిబ్రవరి 21: గత నెలలో 85,40,000రు పెట్టుబడిలో నాలుగు యింటేకు కంపెనీలను మన రాష్ట్రంలో నమోదు చేశారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 21: కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. చస్తీ జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	85—110
5. కందులు	75— 85
6. ఎర్రకందులు చిన్నవి)	70— 74
7. పెసలు	82— 87
8. మినుములు	78— 81
9. లంకలు	
10. శనగలు	118—123
11. ఉలవలు	68—70
12. వెల్లలము	35—45
13. మిర్చి	100—300
14. చింతపండు	80—140
15. ఉల్లిగడ్డ	18—25
16. గోధుమలు	130—140
17. ఎర్ర గోధుమలు	117—121
18. మక్క గోధుమల	116—120
19. కుసుమలు	85— 88
20. నువ్వులు	150—180
21. ఇలాతి పలుకుచిన్నది	133—136
22. ఇలాతిపలుకు పెద్దది	184—188
23. ఆముదాలు	105—108
24. వత్తి గింజలు	64— 65
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	105—109
27. చిన్న కంది పప్పు	94—96
28. మినప్పప్పు	100—103
29. పెసరపప్పు	116—118
30. శనగపప్పు	
31. పీరికశనగపప్పు	78 86
32. లంకపప్పు	
33. ధనియాలు	225—240
34. ఇలాతికాయ	125—130

వెండి మార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 21: సముద్రాల రాధువులుగారి చంద్రయ్య, వెండి బంగారం, పరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 365—00
2. వెండి 10 గ్రాములు రు: 3—75

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 21:

వెండి కిలోగ్రాం	రు. 373—00
వెండి చిల రధర 10 గ్రాములు	రు. 3—75

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములు	రు. 336—00

వేరుశనగకాయలు

80 కిలోగ్రాములు కోడై పట్టాటి	రు. 132—00

ఆముదం

100 కిలో గ్రాములు తిరువలూరు	రు 275—00

కొబ్బరినూనె

ట్రిలస్ ఎం. ఎస్	రు. 84—50
ఆలోస్	రు. 84—00
రాజా	రు. 84—00

వేరుశెనగపిండి

72 కిలోల బస్తా	రు. 38—50

Printed and published for Nageswara Rao Estates (Private Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press Gandhinagar Vijayawada 3 Editor: S. Sambasiva Prasad phone Vijayawada 2667 2660.

భారతీయ అధ్యయన సంస్థ అధ్యక్షుడైన ప్రొఫెసర్ జి. ఎస్. కాప్సల్ డా. రాబర్ట్ కార్నవెల్ లాంఛనంగా ఒక 'గోధుమ ప్యాకెట్'ను మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంకు అందజేస్తున్న దృశ్యం.

రైతులకు పరపతి సౌకర్యం: త్వరలో కొత్తపథకం

(3 వ పేజీ తరువాయి

ప్రత్యేక పథకాలను ప్రారంభించింది. కర్నూలు—కడప కాలవ, కడప, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఇంకా ఎన్నో చిన్న ప్రాజెక్టు రైతులు ఇవి ఉపయోగపడుతై.

క్రయ సహకార సంఘాలకు కూడా ప్రభుత్వం సహాయం చేస్తోంది. వీటిలో ప్రభుత్వం పాల్గొంటోంది. గిడ్డంగుల నిర్మాణానికి, ఉత్పాదన యంత్రాల స్థాపనకు ఆర్థికంగా సహాయ పడుతోంది.

జిల్లా సహకార క్రయ సంఘాల ద్వారా ధాన్య సేకరణకు పూనుకునేందుకై ఆంధ్ర సహకార క్రయ సంస్థకు ప్రభుత్వం కోటి రూపాయల అడ్వాన్సును మంజూరు చేసింది. ఆహార కార్పొరేషన్ ధాన్య సేకరణకై చేస్తున్న కృషిలో ఈ సంఘాలు తోడ్పడుతున్నవి. జొన్న, పెసలు, మినుములు వగైరా ఇతర ఆహార ధాన్యాల సేకరణకు గాను కొంత ధనాన్ని వినియోగించటానికి మార్కెటింగ్ ఫెడరేషన్ అనుమతింపబడింది. ఈ యేడాది వేరుసెనగ పంట నష్టపడటం మూలంగా, వ్యవసాయదార్లకై వేరుసెనగ విత్తనాల్ని సేకరించి, సప్లై చేయటానికి గాను క్రయసంస్థకు ప్రభుత్వం రూ. 50 లక్షల అడ్వాన్సు మంజూరు చేసింది.

ఎరువుల వగైరా వ్యవసాయికంగా అవసరమైన సరకులను సప్లై చేయుటానికిగాను సహకార రంగంలో నిలవ సౌకర్యాలను అభివృద్ధి పరచేందుకై గిడ్డంగుల నిర్మాణానికిగాను ఒక పథకాన్ని 1964—65లో ప్రారంభించటం జరిగింది. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం ధనసహాయం చేస్తోంది. 53 గిడ్డంగుల నిర్మాణం అప్పుడే పూర్తయింది.

అడవులు

ఆంధ్రప్రదేశ్‌కు ప్రకృతి మంచి అడవులున్న విస్తార ప్రాంతాలను ప్రసాదించింది. అయితే శాస్త్రీయ పద్ధతిని వాటిని సరిగా వినియోగంలోకి తెచ్చుకోటానికి ఎంతైనా చేయవలసి ఉంది.

అటవీశాఖలోని ఫారెస్టు గార్డ్స్‌కు, మిగతా చిన్నతరహా ఉద్యోగులకు ప్రస్తుతం నివాస వసతులేమీలేవు. మిగతా అదేస్థాయి ఉద్యోగులకు మంజూరైన కరువుభత్యం పెరుగుదలకు అనుగుణంగా కొన్ని సందర్భాలలో ఈ శాఖ ఉద్యోగుల జీతాలను, అలవెన్సులను సవరించటం జరగలేదు. వచ్చే ఏడాది ఈ విషయాలన్నిటిని గురించి ఆలోచించవలసి ఉంటుంది.

కాఫీతోటలు అటవీ రిజర్వులో ఒక ముఖ్యాధారం. ఈ ఏడాది మొత్తం దిగుబడి సుమారు 30 టన్నులుండవచ్చు. వచ్చే ఏడాది మరొక 10 లేక 15 టన్నులు అదనంగా పండవచ్చు.

నీటిసాగు

మూడవ ప్రణాళికలో చేర్చిన పథకాలు మధ్యరకానికి చెందినవి ఇరవై మూడు, పెద్దరకంవి అయిదు 1966 మార్చి ఆఖరుకు పూర్తి కావచ్చునని అనుకొంటున్నాం. అంటే ఆలాంటి ప్రాజెక్టుల కింద సాగయ్యే భూమి మొత్తం 9.98 లక్షల ఎకరాల దాకా ఉంటుంది. అయితే ఇందులో నిరంతరం నీటి సాగు లభించే ప్రాంతం 8.3 లక్షల ఎకరాలు ఉండవచ్చు. 1966—67 వార్షిక ప్రణాళికలో 25 భారీ, మధ్యరకం సాగు ప్రాజెక్టులు, పరప కంట్రోలు ప్రాజెక్టులు చేర్చబడినై. వీటిని మూడవ ప్రణాళిక నుంచి నాల్గవ ప్రణాళికలోకి తీసుకు రావటం జరిగింది. ప్రణాళికలో చేర్చిన భారీ ప్రాజెక్టులు— నాగార్జునసాగర్ ప్రాజెక్టు, తుంగభద్ర ఎగువ కాలువ మొదటి దశ, పోచంపాడు ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని అనుకున్నట్లుగా సాగిపోతోంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఈ ప్రాజెక్టు నిమిత్తమై రూ. 10 కోట్లు అదనంగా సహాయం చేయగలిగింది. ఇందుమూలంగా ఆనకట్ట నిర్మాణం స్పిల్‌వే లెవెల్ దాకా పూర్తి అవటానికి వీలవుతుంది. 1966 జూన్ నాటికి 5.79 లక్షల ఎకరాలకు నీటి వసరును సమకూర్చాలనుకొన్న మొదటి లక్ష్యం ఈ విధంగా నెరవేరుతుంది. కాగా కృష్ణా డెల్టా ప్రాంతంలో అదనంగా 2 లక్షల ఎకరాల మేరలో రెండవ పంట చేయుటానికి వీలవుతుంది.

తుంగభద్ర ఎగువకాలవ పని బాగా జరుగుతోంది. ఈ ఏడాది ముగిసేటు నాటికి ఈ పథకంపై సుమారు రూ. 15.46 కోట్లు దాకా ఖర్చు అవుతుంది. మధ్య పెన్నారు ఉత్తరకాలవ అప్పుడే పూర్తి అయింది. నీటి సాగుకు సిద్ధంగా ఉంది. మధ్యపెన్నారు దక్షిణ కాలవ 20 మైళ్ల దాకా తవ్వకం జరిగింది. మిగతా పని 1966 జూన్ నాటికి పూర్తి కావచ్చు. అప్పటికి పెద్ద కాలవ, పెద్ద హగరీ, చిన్న హగరి అప్రిడెక్టులు, ఉరకొండ రిటర్ కూడా పూర్తి కావచ్చు. ఈ ప్రాజెక్టు కోసం 1965—66లో రూ. 1.6 కోట్లు అదనపు సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చింది.

అనేక ప్రాజెక్టుల, పథకాల ఒత్తిడి మూలంగా, వచ్చే ఏడాది పొదుపాడు ప్రాజెక్టుకు రూ. 1.20 కోట్లకన్న ఎక్కువ మొత్తాన్ని కేటాయించటానికి వీలులేక పోయింది. దాని పురోగతిని ఈ ఏడాదిలో సమీక్షించటం జరుగుతుంది. అవసరమైతే పని పురోగతినిబట్టి అదనంగా డబ్బును సమకూర్చటానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంటుంది.

ఆనకట్ట పునాదులకు, మల్లిఖార్జున సాగరం, మల్లిఖార్జున కాలువ తవ్వకం పని శ్రీశైలం ప్రాజెక్టు కింద జరుగుతోంది. 1965 నవంబర్‌లో ప్రారంభించిన కాఫర్ కనకట్ట 1966 జూన్ నాటికి పూర్తి కావచ్చు. కాఫర్ ఆనకట్టను, లోతు పునాదులను, ట్రాన్స్‌మిషన్ లైన్లను పూర్తి చేయటానికిగాను వచ్చే ఏడాది రూ. 4.5 కోట్లు కేటాయించబడినై.

చిన్ననీటి సాగు

చిన్న నీటిసాగు పథకాలు పబ్లిక్ వర్క్స్ శాఖ ద్వారానూ, రెవిన్యూ బోర్డు ద్వారానూ జిల్లా పరిషత్తుల ద్వారానూ, అమలు జరుపబడుతున్నాయి. 1966—67 వార్షిక ప్రణాళికలో చిన్న నీటిసాగు పథకాల కోసం రూ. 6.41 కోట్లు కేటాయించబడినై.

విద్యుచ్ఛక్తి పథకాలు

విద్యుచ్ఛక్తి పథకాల కోసం 1966—67 వార్షిక ప్రణాళికలో రూ. 32 కోట్లు కేటాయించబడినై.

వివరాలు:—	(రూ. లక్షలు)
ఎగువసీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం	248
కొత్తగూడెం థర్మల్ పథకం ఒకటవదశ	582.
కొత్తగూడెం థర్మల్ పథకం— రెండవ దశ :	533.
రామగుండం థర్మల్ పథకం :	135.
బలిమెల ఆనకట్ట—ఆంధ్రప్రదేశ్ వాటా:	175.
శ్రీ శైలం థర్మల్‌స్కీము :	450
దిగువసీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం :	291.
గ్రామీణ విద్యుచ్ఛక్తి :	291.
రాష్ట్రంలోపల లింకులతో సహా ప్రసారమూ పంపిణీ.	484
మిగతా చిన్న పథకాలు	11
మొత్తం రూ.	3,200

1966—67లో ఉత్పాదనశక్తిని 300 మె. వా. పెంచటానికి వీలవుతుందని అనుకుంటున్నాం. వివరాలు—

	మె. వా
ఎగువసీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం	120
కొత్తగూడెం థర్మల్ పథకం రెండవయూనిట్	60
కొత్తగూడెం థర్మల్ పథకం— రెండవదశ	120
	300

దిగువ సూచించిన ప్రసార మార్గాలు, ఎబ్ స్టేషన్ల పనులు కొనసాగుతున్నాయి—

కడప నెల్లూరు సరిహద్దు	220 కి. వి. మార్గం
ఎగువసీలేరు కొత్తగూడెం	220కి. వి. మార్గం
ఎగువసీలేరు సింహాచలం	220 ,, ,,
వరంగల్—హైదరాబాద్	132 ,, ,,
కడప—చిత్తూరు	132 ,, ,,
కర్నూలు—శ్రీశైలం	132 ,, ,,
గాజువాక వద్ద నాగార్జునసాగర్ వద్ద	220

నాగభూమిలో దౌర్జన్య చర్యలు ఆపివేసి కృషి

అజ్ఞాతోద్యమ ప్రతినిధులు ఏకీభవించినట్లు లోక్‌సభలో ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:

నాగభూమిలో ఇటీవల చెలరేగిన దౌర్జన్య సంఘటనలకు శాంతి చర్చలు సఫలం కావాలనే వాంఛ లేనివారే కారకులని అజ్ఞాతోద్యమ ప్రతినిధివర్గం తంతో ఏకీభవించినట్లు ప్రధాని ఇందిరాగాంధి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

అట్టి సంఘటనల నిలుపుదలకు కృషి చేయాలని చర్చలలో ఉభయ వర్గాలవారు నిర్ణయం గైకొన్నట్లుకూడా ప్రధాని పేర్కొన్నారు.

సభ్యుల ప్రశ్నలపై జోక్యం చేసుకొని ప్రధాని పైవిధంగా వివరించారు.

ఏప్రిల్‌లో సంప్రదింపులు తిరిగి జరగనుండటంవల్ల దౌర్జన్య కార్యకలాపాలను విరమింపచేసి, చర్చలు ఫలప్రదం చేయటానికై శాయశక్తులా కృషి చేయవలసిందిగా నాగ అజ్ఞాతోద్యమ వాదులను ఒప్పించటానికి ప్రభుత్వం యత్నించగలదనే హామీ ఇవ్వవలసిందిగా ఆచార్య రంగా కోరారు.

శ్రీమతి గాంధి :—తప్పక ఆ విధంగా కృషి చేస్తాము.

ఇరుగు పొరుగు రాష్ట్రాలైన అస్సాం, మణిపూర్‌లలో నాగసిద్ధాంతాల కార్యకలాపాలు ఉధృతంకావటంవల్ల ప్రభుత్వం తీవ్రమైన నిరసన వైఖరి నాగ అజ్ఞాతోద్యమ ప్రతినిధులకు వ్యక్తం చేసిందా అని శ్రీ హేమ్ బారువా ప్రశ్నించారు. గెరిల్లా యుద్ధ రీతులలో శిక్షణకై విద్రోహులు తమ దళాలను పాకిస్తాన్‌కు పంపటంవల్ల ప్రభుత్వవైఖరిని వారికి స్పష్టపరిచిందా అనికూడా ఆయన ప్రశ్నించారు.

ప్రధాని.— ఈ విషయం చర్చలలో ప్రస్తావించటం జరిగింది. ఈ చర్చలు సఫలంకావటం ఇష్టం లేనివారే ఈ దుష్ప్రచారం చేస్తున్నారని వారు నాతో ఏకీభవించారు. అందుచేత అట్టి సంఘటనల నిలుపుదలకు ఉభయ పక్షాలు యత్నించాలని అంగీకరించటం జరిగింది.

శ్రీ ఎస్. బారువా:— అట్టి వారితో తమకు సంబంధం లేదని ఈ ప్రతినిధులు ప్రకటించారా? సామాన్యులైన నాగజాతి ప్రజలు తమ ఉద్యమంలోని విభాగమని వారు ప్రకటించారు.

ప్రధాని ఇందిరాగాంధి : అదోరకపు వ్యక్తం చేసే పత్రికావార్త నేను చూసాను. కానివారు నాకు అట్టి అభిప్రాయం తెలుపలేదు. వారి సంఖ్య పెంచాలని ఇప్పుడు నిర్ణయించారు.

ఒక సభ్యురాలి ప్రశ్నకు సమాధానంచెబుతూ భూటాన్, బర్మా సరిహద్దులలో సమిష్టిగా గస్తీ చర్యలు జరపాలని ప్రధాని శ్రీశాస్త్రి రంగూన్‌లో జరిగిన చర్చలలో సూచించారనీ దానికి బర్మానాయకులు సుముఖత వ్యక్తం చేశారనీ కేంద్రమంత్రి శ్రీ చవాన్ పేర్కొన్నారు.

నాగభూమి శాంతిసంఘ లక్ష్యసాధన సాఫల్యం

గౌహతి, ఫిబ్రవరి 21: ఉభయ పక్షాల ముఖ్యులు చర్చలు సాధ్యమైనంత త్వరగా జరిపి లక్ష్యం నెరవేరింది గనుక నాగభూమి శాంతిసాధక సంఘం ఇక ప్రధానపాత్రలు విడనాడగలదని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహ నిన్న ఇక్కడ ప్రకటించారు.

అస్సాం, నాగభూమి సరిహద్దులో ఇటీవల దుష్కృత్య సంఘటనలవల్ల అయిన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాలోచనలను భగ్నం చేయరాదని కోరుతున్నవారే చర్యకు కారులని అయన అభిప్రాయం ప్రకటించారు.

T. V. N Hindu High School
పెంటపాడు (ప. గో. జిల్లా)

1966 మార్చిలో ప్రారంభించబడు మా విద్యార్థి సంఘము మా తమ లక్ష్యాలను పేర్కొనదలచి చేయుచుకొనుటకై పై పాఠశాల మాజీ విద్యార్థులందరు తమ చిరునామాలు పంపవలసిందిగా కోరుచున్నాము. హెడ్‌మాస్టర్.

కావలయును

ఆంధ్రప్రదేశ్‌లో సేల్సు రెప్రజెంటేటివ్‌లుగ పనిచేయుటకు సైన్సు గ్రాడ్యుయేట్లు కావలెను. సైంటిఫిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ వ్యాపారములో మంచి అనుభవము గల అభ్యర్థులకు ప్రాముఖ్య మివ్వబడును. దరఖాస్తులను వెస్టర్ విజయా సైంటిఫిక్ ఎక్విప్‌మెంట్స్, కాంగ్రెస్ అవెన్యూరోడ్, పి.బి.నెం. 333, విజయవాడ—2వారికి 28—2—1966 లోగా పంపవలెను.